జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :314 పేజీలు 8 వెల : 5 ఆదివారం 03 ఆగష్టు 2025



జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




# అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ధి

**దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాం**

**అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో ఫిర్యాదులకు అవకాశం**

**పథకం ప్రారంభించాక రైతులతో సిఎం చంద్రబాబు ముచ్చట్లు**

**ఒంగోలు:** అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం- రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ది కలుగుతోందని అన్నారు. పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల

మిగతా 2లో

## దేశ ప్రగతికి, పురోగతికి సంబంధించిన కార్యక్రమానికి ఏపీ వేదికైంది: పవన్ కల్యాణ్



అమరావతి: ఒక దేశ ప్రగతికి చిహ్నాలు రోడ్లు, రవాణా మార్గాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆనాడు వాజ్‌పేయీ ముందుచూపుతో స్వర్ణచతుర్భుజి రహదారులు తెచ్చారని.. ఆయన వేసిన రోడ్ల వల్లే దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రూ.5 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు.పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "ఇవాళ ఏపీలో రూ.5వేల కోట్లతో 29 హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసుకున్నాం. ఎన్డీయే వచ్చాక దేశంలో కీలకమైన ప్రాజెక్టులు చేపట్టింది. ఇవాళ హైవేల నిర్మాణ వేగం మూడురెట్లు పెరిగింది. అడవితల్లి బాట పేరుతో గిరిజన ప్రాంతాల్లోనూ రోడ్లును నిర్మిస్తున్నారు. 78 ఏళ్లుగా రోడ్లు లేని గిరిజన ప్రాంతాలకు ఇప్పుడు రోడ్లు వేస్తున్నారు. డోలీ మోతలు లేకుండా చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుంబిగించాయి. మెరుగైన రోడ్లపైనే రాష్ట్ర ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. కూల్చితవేల ప్రభుత్వం, రోడ్లు వేయని ప్రభుత్వాన్ని చూశాం. మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం బలంగా ఉండాలి" అని అన్నారు."కూల్చివేతలతో గత ప్రభుత్వం మొదలైతే.. ప్రతీ గ్రామంలో కూటమి ప్రభుత్వం గుంతలు పూడ్చి కొత్త రహదారులు నిర్మిస్తోంది.

## అభివృద్ధిలో ఏపీ దూసుకుపోతోంది




మంగళగిరి: అభివృద్ధిలో ఏపీ ప్రభుత్వం దూసుకుపోతోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇవాళ రాష్ట్రానికి శుభదినమని చెప్పారు. ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని, అదే రోజు రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని దాదాపు రూ. 5వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ వల్ల అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నామన్నారు."రోడ్ల బడ్జెట్‌ను రూ.3 లక్షల కోట్లకు తీసుకెళ్లిన ఘనత గడ్కరీదే. ఆయన చొరవతోనే రోజుకు దేశవ్యాప్తంగా 30 కి.మీ హైవే నిర్మాణం జరుగుతోంది. పోలవరం ప్రాజెక్టు, విశాఖ ఉక్కుకు కేంద్రం అండగా నిలబడింది. విశాఖ రైల్వే జోన్‌కు అడుగులు వేగంగా పడుతున్నాయి. గతంలో చేయలేని అభివృద్ధిని ఇవాళ ఎలా చేస్తున్నామో ప్రజలు ఆలోచించాలి. రాష్ట్ర భవిష్యత్‌ను తొక్కుకుంటూ వెళ్లే నాయకులతో జాగ్రత్తగా ఉండాలి. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం జరగాలి. మొక్క నాటి పెద్దదై ఫలాలు ఇచ్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి.



## 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ



## లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

బిజెపికి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు

దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి

తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం

అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం

కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్

## సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు

నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రే-టెడ్ భవనాలు

గచ్చిబౌలిలో భవన శంకుస్థాపనకు ఏర్పాట్లు

రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి



## బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

42శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపాలి

కామారెడ్డి డిక్లరేషన్‌కు ఎందుకు కట్టుబడలేదు

ముస్లిం రిజర్వేషన్లతో బిసిల కోటాకు గండి

కేంద్రం, బిజెపిలపై నెపం నెట్టి తప్పించుకునే యత్నం

ఎంతమంది బిసిలకు పదవులు కట్టబెట్టారో చెప్పాలి

ఇందిరాపార్క్ వద్ద సభలో బిజెపి నేతల డిమాండ్



## దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్

పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది

రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ

75 ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ

మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం

కాంగ్రెస్ న్యాయ సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అడ్వాణీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయీ, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాటం విజయవంతం కాబోతుందని అన్నారు.



ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం

# అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ధి



మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7వేలు జమచేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి...కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు- ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు- ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు- ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీ-డీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టు-కుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీ-తో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా, ఇచ్చినమాట నిలబెట్టు-కోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి
రూ. 32,134 కోట్లు- ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్దిదారులు రెండు నెలలు పింఛను తీసుకోక పోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు- వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీ-న్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీ-న్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోందని అన్నారు. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం. నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ-ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం అని చంద్రబాబు అన్నారు. గతేడాది 1,17,880 హెక్టార్లకు డ్రిప్ విస్తరించాం. దీని వల్ల 1.11 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీనే దేశంలో నెంబర్ వన్ గా ఉంది. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మత్స్య కార సేవలో సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. దీని వల్ల 1,29,178 మత్స్య కార కుటు-ంబాలు రూ.259 కోట్లు- అందించాం. 26 వేల మంది రైతులకు 50 శాతం రాయితీపై రూ.61 కోట్లతో వ్యవసాయ పనిముట్లు- ఇచ్చాం. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టు-కున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చాను. రైతులు ఏ వాతావరణంలో ఏ పంట వేయాలో , నీరు ఎప్పుడు ఇస్తామో ముందే చెబుతాం. దాని ప్రకారం పంట వేయమని కోరుతున్నాను. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లు చేపట్టి రైతులు నష్ట పోకుండా చూశాం. ఇందుకోసం రూ.273 కోట్లు- మంజూరు చేశాం. మామిడి రైతులకు కేజీకి రూ.4 చొప్పున అదనంగా ఇచ్చాం. మొత్తం 4,29,521 మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోళ్లు పూర్తిచేశాం. 50,922 మంది రైతులకు రూ.172 కోట్లు- చెల్లించాం. రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఇది. 2,358 మెట్రిక్ టన్నుల కోకో కొనుగోళ్లకు కేజీకి రూ.50 చొప్పున రూ.12 కోట్లు- చెల్లించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు- ధర కల్పించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టు-బాటు- ధర కల్పించాం.రూ.8,282 కోట్లతో ఖరీఫ్లో 6 లక్షల మంది రైతుల నుంచి 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, రబీలో రూ.4,575 కోట్లతో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం అని బాబు వివరించారు. సబ్సిడీ విత్తనాల నుంచి గిట్టుబాటు- ధర వరకు అండగా నిలిచాం. 2014-2019 మధ్య మా హయాంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చాం. రూ.15,279 కోట్ల రుణ మాఫీ చేశాం. ఉచితంగా భూసార పరీక్షలు జరిపి 1.33 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చాం. ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లు వేశాం. 6 లక్షల పంట కుంటలు తవ్వించాం. రూ.1,488 కోట్లతో4.99 లక్షల మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందించాం. రైతు రథం పేరుతో 23,500 ట్రాక్టర్లు సబ్సిడీపైన పంపిణీ చేశామని సీఎం తెలిపారు. ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు- ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు- మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మతులు చేసి ప్రాజెక్టును సంరక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్ కి ఫేజ్ వన్ పూర్తిచేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. గతంలో ఎన్నడూ చూడని కొత్త రాజకీయాలు చూస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న ఒక పార్టీ ...అమరావతి ఆడబిడ్డలను వేశ్యలుగా చిత్రీకరించింది. ఆ పార్టీ అధినేత ప్రకాశం జిల్లా పొదిలి వచ్చినప్పుడు ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని కోరగా వారిపై దౌర్జన్యం చేశారు. టీ-డీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని వైసీపీ నేత నల్లపురెడ్డి పశువులా దూషించాడు. పార్టీ అధినేత ఏం చేశాడు? మందలించకుండా.. మా వాళ్లకు చెప్తే చాలు...ఇళ్లలోకి పోయి రప్పా రప్పా లేపేస్తారని అంటు-న్నాడు. బాబాయ్ హత్య విషయంలో నన్నూ ఏమార్చారు. పల్నాడులో వైసీపీ కార్యకర్త ఆయన కారు కిందే పడితే ఎత్తి పొదల్లో పడేశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం లో మామిడికి ధర లేదని మామిడి పళ్లను ట్రాక్టర్ల కింద తొక్కించి రాజకీయ విన్యాసం చేశాడు. నెల్లూరులో జనం వచ్చినట్టు- ఫేక్ వీడియో ప్రదర్శించాడని చంద్రబాబు మండిపడ్డారు. రాజకీయ పార్టీలు ప్రజల కోసం పని చేయాలి. వారి అంతిమ లక్ష్యం అధికారమైనప్పటికీ నైతిక విలువలు, పద్దతులు, నిబంధనలు, కట్టు-బాట్లు- తప్పనిసరిగా పాటించాలి. జగన్ ను చూసి రప్పా రప్పా, బూతుల పంచాంగం, గొడ్డలి వేట్లు- నేర్చుకోవాలా? పేదల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు నేను పనిచేస్తున్నాను. నేను అభివృద్ధి చేసిన తెలంగాణ ఎలా ఉందో చూశారుగా. అంతకు మిన్నగా ఏపీని 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ గా తయారు చేస్తానని సీఎం చంద్రబాబు తెలిపారు.

# బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు



హైదరాబాద్: రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పీఎం, సీఎంలను చేసిందా?అని ప్రశ్నించారు. బీసీలకు జనాభా సేకరణ తర్వాతే సామాజిక న్యాయం జరుగుతుంది. ఢిల్లీలో అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బీసీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు , బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గతంలో అమలైన 35 శాతం కంటే కూడా రెండు శాతం రిజర్వేషన్లు తగ్గించేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. 20శాతం ఇళ్లలోకి వెళ్లి ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలో జనాభా పెరిగిందని బీసీల జనాభా తగ్గిందని లెక్కలు చెబుతున్నారని తెలిపారు. 42 శాతం పూర్తిగా బీసీలకు రిజర్వేషన్లు దక్కాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీల మెడలు కోసేలా ముస్లింలకు రిజర్వేషన్‌లు ఇవ్వడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని ఉద్ఘాటించారు. గత 70 ఏళ్లలో కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కులగణన చేయని కాంగ్రెస్ తరపున రాహుల్ గాంధీ పార్లమెంట్ ముందు ముక్కు నేలకు రాయాలని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విషయంలో మార్పు వచ్చిందో సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి నిలదీశారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కింద ముస్లిం, క్రిస్టియన్‌లకు రిజర్వేషన్‌లు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

# 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

వారణాసి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు. వారణాసి పర్యటనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు- శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ
భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కర్యక్రమంలో సిఎం యోగి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

పాట్నా: బిహార్ శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా ముసాయిదాను ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు తీవ్రంగా మండిపడు తున్నాయి. తాజాగా ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ స్పందిస్తూ.. ఈ ముసాయిదా జాబితాలో తన పేరే లేదని ఆరోపించారు. పట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నా ఈపీఐసీ నంబరుతో ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో చెక్ చేశా. ఈ ముసాయిదా జాబితాలో నా పేరు కన్పించలేదు. ఇక నేను ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి? స్వయంగా బూత్ లెవల్ అధికారి నావద్దకు వచ్చి ఫామ్ తీసుకెళ్లారు. అయినా నా పేరు జాబితాలో లేదని తేజస్వీ వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అనంతరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి దాదాపు 20వేల నుంచి 30వేల వరకు ఓటర్లను తొలగించాలని ఆర్జేడీ నేత ఆరోపించారు. మొత్తంగా రాష్ట్రంలో దాదాపు 65 లక్షల ఓటర్లను తొలగించారని పేర్కొన్నారు. అయితే, తేజస్వీయాదవ్ చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. ముసాయిదా జాబితాలో ఆయన పేరు ఉందని పేర్కొంది. అందుకు సంబంధించిన కాపీని కూడా విడుదల చేసింది. ఆర్జేడీ నేత బహుశా తన పాత ఈపీఐసీ నంబరుతో చెక్ చేసుకుని ఉంటారని, అందుకే ఆయన పేరు జాబితాలో కన్పించకపోయి ఉండొచ్చని ఈసీ తెలిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తవటంతో ఈసీ ఈ ముసాయిదా జాబితాను రూపొందించింది. జాబితా నుంచి 65 లక్షల మందిని తొలగించడంతో ఓటర్ల సంఖ్య 7.93 కోట్ల నుంచి 7.28 కోట్లకు తగ్గింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబరు 1 వరకు ఈసీ గడువు కల్పించింది. బిహార్‌లో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగ నున్నాయి.

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్




న్యూఢిల్లీ: మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు.
ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు.ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు.
ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఊఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

# దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

న్యూఢిల్లీ: దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయని తెలిపారు. ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని,11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయినప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అద్వానీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయీ, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాటం విజయవంతం కాబోతుందని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన చెబుతున్నా.. రాహుల్ గాంధీని భారత ప్రధానిని
చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో దేశానికి ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చిన రాహుల్ గాంధీ వదులుకున్నారని.. కానీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. మోదీని ప్రధాని గద్దె మీద నుంచి కిందకు దించడం ఒక్క రాహుల్ గాంధీకే సాధ్యమన్నారు.

# సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ



హైదరాబాద్: ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీ కరించడంతో పాటు- కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అంతిమంగా ప్రజల సంతృప్తే ప్రధానమనే అంశాన్ని దృష్టిలో పెట్టు-కొని పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నాలుగు లేదా ఐదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టు-కొని ఒకే చోట ఇంటిగ్రే-టె-డ్ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు గాను మూడు చోట్ల , మేడ్చల్ జిల్లాలో 12కు గాను మూడు చోట్ల, సంగారెడ్డి , పఠాన్‌చెరువు కలపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఇందుకు అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి గ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటగా హైదరాబాద్‌లోని గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను, గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటిగ్రే-టె-డ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటు-ందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి
రేవంత్ రెడ్డి గారితో చర్చించి ఈ బిల్డింగ్ నమూనాకు తుది రూపునిస్తామని, వీలైనంత త్వరితగతిన ఈ భవనానికి శంకుస్థాపన చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది**

**రైతుల శ్రేయస్సు కోసం విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రి**

**రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్**

**రైతులందరికీ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం**

**రైతులు అధికం మోతాదులో యూరియా వాడరాదు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, ఆగస్టు 2:**

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రకాశంజిల్లా, దర్శి గ్రామంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం, 2025-26 ఆర్థిక సంవత్సరానికి మొదటి విడతగా ఒక్కొక్క రైతుకు అన్నదాత సుఖీభవ ద్వారా 5వేలు, పీఎం కిసాన్ ద్వారా 2, వేలు మొత్తం 7000 రూపాయలు రైతుల ఎకౌంటుకు జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల మండల పరిధిలోని కానాల గ్రామంలోని బుగ్గ రామేశ్వరం దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ జిల్లా స్థాయి కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, పాల్గొని పీఎం సీఎం గారి ప్రత్యక్ష ప్రసంగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ, న్యాయ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ....రైతులు పంట వేసినప్పటినుంచి ధాన్యం ఇంటికి వచ్చేవరకూ ప్రభుత్వం అండగా ఉంటూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించడం జరుగుతుందన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు రైతుల సంక్షేమానికి విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పంట వేసి నష్ట పోయినట్లయితే వెంటనే వారికి ఇన్సూరెన్స్ ద్వారా నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు సేవ కేంద్రాల ద్వారా ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఈ క్రాప్ పంట నమోదు చేసుకోవాలని ఈ క్రాపు పంట నమో ద్వారా ప్రభుత్వ పథకాలు రైతులకు సులభతరంగా అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి వ్యవసాయ రంగంలో విశేష మార్పు కనిపించే విధంగా సబ్సిడీతో యంత్ర పరికరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

గతంలో పెన్షన్, రేషన్ కార్డులు కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరిగే వారిని నేడు అధికారులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల గుమ్మం తట్టి వారికి పథకాలు అందించడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఈ పథకం వర్తింపజేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు నాలుగువేల నుంచి 15 వేల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎప్పుడూ ఎన్నడూ లేని విధంగా ప్రతి కుటుంబానికి దాదాపు లక్ష రూపాయల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.

గతంలో నంద్యాల జిల్లాలో కేసీ కెనాల్ కాలువ తప్ప ఏమీ లేదని ప్రస్తుతం మన ప్రాంతంలో నాలుగైదు కాలువల ద్వారా ఈ ప్రాంతానికి నీరు వస్తుందన్నారు. ఇదంతా దివంగత ఎన్టీ రామారావు గారి కృషి వల్ల నేడు నంద్యాల జిల్లా సస్యశ్యామలంగా ఉందన్నారు. నేడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వ్యవసాయాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

రైతులు ఎక్కువ మోతాదులో యూరియా వాడకుండా అవసరం మేరకు మాత్రమే వాడాలన్నారు. ఎకరాకు కేవలం రెండు బ్యాగులు మాత్రమే యూరియా వాడాలని ఎక్కువ యూరియా వాడడం వల్ల భూసారం దెబ్బతిని ప్రజలకు అనేక రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు.

గతంలో వర్షాధారం మీద ఆధారపడి మన ప్రాంతంలో ఉన్న చెరువులు కుంటలు నిండే పరిస్థితి ఉండేదని నేడు తెలుగు గంగా, హెచ్ ఎన్ ఎస్ ఎస్ తదితర కాలువల ద్వారా మన చెరువులు నింపుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రస్తుతం అమరావతి నుంచి కుప్పం వరకు కాలువల ద్వారా నీరు పోవడంతో మన ప్రాంత వ్యవసాయ భూములకు అధిక డిమాండ్ ఏర్పడిందన్నారు. వెనకబడి ఉన్న మన ప్రాంతానికి మంచి డిమాండ్ రావడం ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాల వల్లనే అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో చాలామంది నిరుద్యోగులకు ఉపాధిగా అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ మరియు పోలీస్ ఉద్యోగాలు కూడా చాలామందికి రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

గతంలో ముఖ్యమంత్రివర్యులు హైదరాబాదును ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని అదేవిధంగా అమరావతిలో విద్యాసంస్థలు పరిశ్రమలు ఔటర్ రింగ్ రోడ్డు వంటి అభివృద్ధి పనులు చేసి రాజధాని రూపురేఖలు మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వం పదికాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ ద్వారా 10సెంట్లు పైబడి ఉన్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులకు పెట్టుబడి ఆర్థిక సాయంగా ప్రతి సంవత్సరం రూ.20 వేలు అందజేయడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా మొదటి విడత ఖరీఫ్ సాగుకు రూ.7వేలు (అన్నదాత సుఖీభవ రూ.5వేలు, పిఎం కిసాన్ రూ.2వేలు) అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా రెండవ విడత రూ.7వేలు (అన్నదాత సుఖీభవ రూ.5వేలు, పిఎం కిసాన్ రూ.2వేలు) రబీ సాగుకు అందజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా వేసవి కాలంలో మూడవ విడత రూ.6వేలు (అన్నదాత సుఖీభవ రూ.4వేలు, పిఎం కిసాన్ రూ.2వేలు) చేయూత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నగదు ద్వారా రైతులు పెట్టుబడి సహాయం కోసం ఎవ్వరి మీద ఆధారపడకుండా ప్రభుత్వమే రైతుల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా రైతులు పెట్టుబడి తగ్గి దిగుబడి పెరిగేలా, మార్కెటింగ్ సౌలభ్యం పెంచడం ద్వారా వారు పండించిన పంటకు వారే ధర నిర్ణయించే స్థాయికి ఎదిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తోందన్నారు. జిల్లాలో ఉన్న 2,06,052 మంది రైతాంగానికి రూ.140.57 కోట్లు అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకాల ద్వారా నగదు విడుదల చేయడం జరిగిందన్నారు. ఖరీఫ్ సీజన్ లో 3.26 లక్షల హెక్టార్లలో ఎక్కువ శాతం వరి, మొక్కజొన్న వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో కృష్ణ నది జలాలు సమృద్ధిగా ఉన్నాయని వాటి ద్వారా సుమారుగా 5.98 లక్షల వేల ఎకరాల్లో సాగుకు సరిపడా కెనాల్ వ్యవస్థ నీరును సద్వినియోగం రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు యూరియా ఎక్కువ వాడటం వల్ల భూసారం దెబ్బతిని సూక్ష్మ పోషకాలు తగ్గిపోయి దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందన్నారు. వ్యవసాయ అధికారుల సలహా, సూచనలు పాటిస్తూ అవసరమైన మేరకు మాత్రమే యూరియా వాడాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకే 22 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు రైతు సేవ కేంద్రాలు, మార్క్ఫెడ్, పాక్స్ ద్వారా అందజేయడం జరిగిందన్నారు. ఇంకనూ 3500 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యం ఉన్నాయన్నారు. వరి పంటకు యూరియా కేవలం రెండు లేక మూడు బస్తాలు వినియోగిస్తే సరిపోతుందని, అదికాక రైతులు అధిక మోతాదులో యూరియాను వినియోగించకుండా చూడాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకే నలభై డ్రోన్లు ఉన్నాయని, వాటితోపాటు రైతు గ్రూపులకు 40 ఇవ్వడం జరుగుతుందని వాటి ద్వారా పంటలకు వేగవంతంగా రసాయనాలను పిచికారి చేసే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 50 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేపట్టడం జరుగుతుందని దానిని లక్ష ఎకరాలకు పెంచేలా ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, రైతుల సహకారంతో ముందుకెళ్తున్నామన్నారు. పొలంలో వేసే పంట కంటే పొలం గట్ల మీద వేసే పంటల ద్వారా అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. నంద్యాల సన్నబియ్యానికి ప్రభుత్వం సరిపడా మద్దతు ధర ఇస్తున్నప్పటికీ రైతులు వర్షాలకు భయపడి వాటిని తక్కువ ధరలకు విక్రయించడం ద్వారా నష్టం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అందుకు రైతులు జిల్లాలో ఉన్న శీతల గిడ్డంగులలో వారి పంటలను నిలువ చేసుకొని అధిక దిగుబడి వచ్చినప్పుడు వాటిని విక్రయించేలా చూడాలని కలెక్టర్ రైతులకు సూచించారు.

లిఅన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ ద్వారా లబ్ధి పడని లబ్ధిదారులు కంగారు పడకుండా సచివాలయంలో దరఖాస్తులు ఇచ్చినట్లయితే వాటిని స్వీకరించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే ప్రతి రైతు ఈకెవైసి తప్పక చేయించుకొని ఉండాలన్నారు. అదేవిధంగా ఎన్పీసీఐ పోర్టల్ లో రైతుల బ్యాంకు ఖాతాకు ఆధార్ ట్యాగ్ అయ్యేలా చూసుకోవాలన్నారు. అందుకు రైతు సేవా కేంద్రాలు, బ్యాంక్ అధికారులు సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సుమారుగా 30వేల మంది రైతులకు సిసిఆర్సి కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. కౌలు రైతులు వారి పంటను ఈ-పంటలో కూడా నమోదు చేయించాలన్నారు. కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఒకేసారి పదివేల రూపాయలు జమ అవ్వడం జరుగుతోందన్నారు. వెబ్ ల్యాండ్ రికార్డ్స్ లో వారి పేరు ఉందో లేదో చెక్ చేసుకోవాలన్నారు. అందుకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న సమస్యలను పరిష్కరించి త్వరితగతిన నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పిఎం సూర్య ఘర్ పథకం క్రింద మిద్దె ఉన్న వారందరూ కూడా సోలార్ ఫలకలను ఏర్పాటు చేసుకోవాలని వాటి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక మినహాయింపు ఇవ్వడంతో పాటు బ్యాంకు రుణాలు కూడా మంజూరు చేయడం జరుగుతుందని వాటిని గ్రామస్తులు పూర్తిగా సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కలెక్టర్ గ్రామస్తులకు వివరించారు.

అనంతరం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలకు సంబంధించి 206052 మంది రైతులకు రూ.140.57 కోట్ల మెగా చెక్కును మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు. అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకానికి సంబంధించి పలువురు రైతుల అభిప్రాయాలు 1) రైతులను ఆదుకున్న కృషివలుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన పి. జిక్రియా భాష తనకున్న ఎకరా పొలంలో వరి పండిస్తూ ఎంతో లబ్ధి పొందుతున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం ద్వారా నగదు జమ్మవ్వడం జరిగిందని, అంతేకాకుండా దీపం-2 పథకం ద్వారా గృహిణులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి రుణపడి ఉంటామన్నారు 2) అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ అందడం చాలా సంతోషంనంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన సురేష్ తనకున్న 6 ఎకరాల భూమిలో వివిధ రకాల పంట పొలాలను పండిస్తూ లబ్ధి పొందుతున్నానని తెలిపారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక తోడ్పాటు మధ్యతరగతి రైతులకు ఎంతో చేయూతగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ పెన్షన్, దీపం పథకం ద్వారా ఎంతో లబ్ధి పొందడం జరుగుతోందన్నారు.

3) ప్రభుత్వ సాయం.......మరువలేనిది నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన పెద్ద నాగపుల్లయ్య తనకు ఉన్న ఒక్కటిన్నర పొలంలో పంట పొలాలు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ ద్వారా రూ.7వేలు జమ కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ నగదు ద్వారా పంట విత్తనాలు కొనుగోలు, ఇతర ఖర్చులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతు హర్షం వ్యక్తం చేశారు.



# మహంకాళి అమ్మవారిని దర్శించిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఆగస్టు 02 :**



నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శనివారం ఇస్సపాలెం గ్రామంలోని మహంకాళి అమ్మవారి దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆలయ పరిసరాలను పరిశీలించి, భక్తుల సౌకర్యాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# టిబి రహిత భారత్ కొరకు ప్రజలు అందరూ సహకరించాలి

**ఆత్మకూరు ఉదయం న్యూస్, ఆగస్టు 02 :**




మండలంలోని, ముష్టపల్లి గ్రామం నందు డాక్టర్ పవన్ కుమార్ మెడికల్ ఆఫీసర్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్-కల్లూరి. పెద్ద మస్తానయ్య ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ నందు డాక్టర్ జి పవన్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక కేంద్రం బైర్లూటి వారుప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించడం జరిగింది. జ్వరము, గళ్ళ, గళ్ళలో రక్తం పడడం, బరువు తగ్గడం, ఆకలి కాకపోవడం, సాయంత్రం పూట చెమటలు పట్టడం, చిన్నపిల్లలు బరువు పెరగకపోవడం మరియు ఏదైనా రోగం చాలా రోజుల నుండి తగ్గకుండా ఉన్నటువంటి వాళ్ళు, క్షయ వ్యాధి సంబంధించిన గల్ల పరీక్షలు చేయించుకుని, క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే క్షయ వ్యాధి మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్-జి పవన్ కుమార్, బెతం హర్ష సూచనల మేరకు పూర్తి కోర్సును సరియైన సమయంలో తీసుకొని మరియు సిపి,ఐపి గల్ల పరీక్షలను చేయించుకుని పూర్తిగా నయం అయిన తర్వాత ఆరు నెలలు, 12 నెలలు,18 నెలలు, 24 నెలలు గళ్ళ పరీక్షను చేయించుకున్న తర్వాత, క్షయ వ్యాధి పూర్తిగా లేదని నిర్ధారణ చేసుకున్న తర్వాత మాత్రమే క్షయ వ్యాధి మందులు వాడనవసరం లేదన్నారు. ఈ విధంగా వాడకపోవడం వల్ల తిరిగి క్షయ వ్యాధి రావచ్చు, కావున క్షయ వ్యాధి మందులను సక్రమంగా వాడవలెను అన్నారు. నివారణ కొరకు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమం అని ఉన్నారు. బయటి ప్రదేశాలలో తిరుగునప్పుడు మాస్క్ వాడడం, ఎక్కడపడితే అక్కడ చేతులు పెట్టడం, అలా పెట్టినప్పుడు చేతులు పరిశుభ్రం చేసుకోవడం మంచిది అన్నారు. వైద్య శాఖ వారు సూచించిన విషయాలను జాగ్రత్తగా పాటించడం వల్ల క్షయ వ్యాధిని నివారించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్- డి అహ్మద్ భాష ఆరోగ్య కార్యకర్త ఇందిర ప్రభావతి , డేటా ఎంట్రీ ఆపరేటర్ ఏ. శ్రీహరి, 104 పైలెట్ రఫీక్, , ఆశా కార్యకర్త లు సుభాషిని బాయ్, భూషణమ్మ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి..జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు డిమాండ్...

అగ్రిగోల్డ్ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు అధికారులను డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆత్మకూరు ఆర్డీవో డి నాగజ్యోతి గారికి వినతి పత్రం సమర్పిస్తూ ఆయన మాట్లాడుతూ తన 8 9 10 18 20 23 24 457 458 500 501 లో.92 ఎకరాల 92 సెంట్లు భూమి అగ్రిగోల్డ్ కు సంబంధించినది కలదు. ఈ భూములను ఎన్నో సంవత్సరాల నుండి కొంత మంది వ్యక్తులు అక్రమంగా దౌర్జన్యంగా అన్యాక్రాంతం చేయుచున్నారని ఆయన అన్నారు. ఈ భూములను అగ్రిగోల్డ్ ఖాతాదారులు ఎంతమంది ఉన్నారో వారికి చెందే విధంగా చర్యలు చేపట్టాలని గతంలో మండల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వలన చాలా భూములు అగ్రిగోల్డ్ కు చెందిన వాటిని కూడా కొంతమంది వదలడం లేదని ఈ భూముల విషయంలో ఎలాంటి అవకతవకలు జరిగిన సహించే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఇప్పుడు సిఐడి జాయింట్ కలెక్టర్ ఆర్డిఓ సబ్ రిజిస్ట్రర్లను కలిపి ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పరచింది కాబట్టి నిష్పక్షపాతంగా విచారణ చేసి ఆ భూములను అగ్రిగోల్డ్ లో మోసపోయిన వారికి చెందే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు విజయ వేల్పుల తదితరులు పాల్గొన్నారు



కర్నూలు,కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో శ్రీ బళ్లారి రాఘవ జన్మదిన వేడుకల లో పాల్గొన్న డి ఆర్ఓ వెంకటనారాయణమ్మ అధికారులు మరియు సిబ్బంది

# బళ్లారి రాఘవ కు ఘన నివాళులు...

**దేశ సంస్కృతికి కృషి చేసిన వ్యక్తి బళ్లారి రాఘవ...డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ.**

**కర్నూలు, ఆగస్టు 2 :**

- బళ్లారి రాఘవ దేశ సంస్కృతికి పాటుబడ్డ వ్యక్తి అని జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకటనారాయణమ్మ బళ్లారి రాఘవ జన్మదిన వేడుకల సందర్భంగా కొనియాడారు. శనివారం ఉదయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో శ్రీ బళ్లారి రాఘవ జన్మదిన వేడుకలను టూరిజమ్ మరియు ఐసిడిఎస్ పిడి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ బళ్ళారి రాఘవ జన్మదిన వేడుకల లో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ... శ్రీ బళ్లారి రాఘవ అనంతపురం జిల్లా తాడిపత్రి లో 1880 సంవత్సరం ఆఘుస్టు 2న జన్మించి తన విద్యాభ్యాసం ను తాడిపత్రి, బళ్లారి,మద్రాస్ లలో పూర్తిచేసి మంచి న్యాయవాదిగా పేరు గడించారని మరియు తెలుగు నాటక రంగానికి విశేషమైన కృషిచేసిన కళాకారుడిగా దేశ విదేశాల్లో పేరు గడిచారని తెలియజేశారు. వీరు కళామతల్లికి చేసిన కృషి అభినందనీయమని, ఈ ప్రాంతం నుండి ఆయన ప్రాతినిధ్యం వహించినారని అందుకు గాను వారి జన్మదినము ఆగస్టు 2న గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించవలసిన అవసరం ఉన్నదని, అది మన బాధ్యత అని తెలియజేశారు. వారి చరిత్ర తెలుసుకోవడం వలన మనకు కూడా మేలు జరుగుతుందని ఆ విధంగా మనం సమాజానికి ఉపయోగపడతామని తెలియజేశారు. బళ్లారి రాఘవ న్యాయవాదిగా ఉన్న సమయంలో పేదలను ఆదుకునేవారని తెలిపారు. నాటక రంగం మరియు సినిమాలు చేసేవారని ఆ కాలంలోనే నాటక రంగంలోకి మహిళలను తీసుకుని వచ్చి మహిళ లోకాన్ని చైతన్యపరిచారని తెలిపారు. తెలుగు, కన్నడ, ఇంగ్లీషు, హిందీ భాషలలో నాటక ప్రదర్శనలు ఇస్తూ హరిశ్చంద్ర, పాదుకా పట్టాభిషేకం, రామదాసు, తప్పు ఎవరిది అన్న నాటకాలను ప్రదర్శించేవారని తెలిపారు. శ్రీలంక,ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్లాండ్ వంటి దేశాలు పర్యటించి భారతీయ నాటకాలు ప్రదర్శిస్తూ కలల గురించి ఉపన్యాసాలు ఇచ్చేవారు అని మహాత్మా గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్, జార్జ్ బెర్నాడ్ షా వంటి ప్రముఖుల అభినందనలు పొందారని తెలియజేశారు. నేడు వారి నాటకాలకు సంబంధించిన రచనలు ఇంటర్నెట్లో అందుబాటులో ఉన్నాయని వాటిని చదివి సమాజానికి మనమందరం కృషి చేయాలని తెలియజేశారు.

ఈ సందర్భంగా టూరిజమ్ మరియు ఐసిడిఎస్ పీడీ పి.విజయ మాట్లాడుతూ బళ్లారి రాఘవ కర్నూలుకు చెందిన కృష్ణమ్మతో వివాహం చేసుకున్నారని, బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించింది రావు బహదూర్ అన్న బిరుదు కూడా ఇచ్చి సత్కరించిందని తెలియజేశారు. బెంగళూరులో మహాత్మా గాంధీ బళ్లారి

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2025 -26 మొదటి విడత నిధులు విడుదల

**పత్తికొండ నూర్ :(ఉదయం న్యూస్)**





పత్తికొండ మండలంలో చక్రాల గ్రామంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2025 - 26 మొదటి విడత నిధులు విడుదల చేసే కార్యక్రమానికి పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ముఖ్యఅతిథిగా హాజరైనారు పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని పత్తికొండ మద్దికేర తుగ్గలి క్రిష్ణగిరి వెల్దుర్తి ఐదు మండలాలలో 54774 మంది రైతు కుటుంబాలకు 37.83 కోట్ల రూపాయలు ఈరోజు ప్రభుత్వం నిధుల ను రైతుల ఖాతాలోకి జమ చేయబడును అలాగే పత్తికొండ మండలంలో 10081 మంది రైతు కుటుంబాలకు 6.91 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలోకి జమ జమవుతున్నాయి అదేవిధంగా చక్రాల గ్రామంలో 632 రైతులకు గాను 42.24 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగినది పత్తికొండ శాసనసభ్యులు మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వం రైతులకి చెప్పిన దాని ప్రకారంగా సూపర్ సిక్స్ అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ను అమలు చేయబడింది రైతులు పెట్టుబడి సాయం కింద తమ పంట పొలాలలో ఎరువులు పురుగుమందులు మరియు ఇతర వ్యవసాయ అవసరాల కోసం ఈ యొక్క జమైనటువంటి డబ్బులు రైతులకు ఉపయోగపడుతుందని అన్నారు అలాగే మండలంలో మొదటగా పత్తికొండ చెరువుకి నీళ్లు నింపుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు చెరువులకు నీళ్లు కచ్చితంగా విడుదల చేసి రైతులకి పంట పొలాలకు అవసరానికి వాడుకునే విధంగా తీసుకువస్తామని తెలిపారు అలాగే పత్తికొండ మండలంలో కిసాన్ డ్రోన్ పథకం కింద శ్రీ గరుడ కిసాన్ డ్రోన్ గ్రూపు మరియు స్వయంకృషి రైతు మిత్ర గ్రూపు సభ్యులకి డ్రోన్ల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు అలాగే క్షేత్రస్థాయిలో డ్రోన్ ద్వారా పురుగుమందులను పిచికారీ చేయడం జరిగింది దీనిని ఉద్దేశించి రైతులకి చాలా ఉపయోగం పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు రైతులు చాలా అనారోగ్యాలకి గురి అవుతున్నారు దీనివలన పొలం గట్టుపై ఉండి డ్రోన్ ద్వారా పురుగుమందులను ఇ పిచికారి చేయడానికి చాలా మంచిగా ఉపయోగపడుతుంది అని తెలియజేశారు అలాగే ప్రభుత్వము 80% సబ్సిడీ కింద డ్రోన్లను పంపిణీ చేయడం వలన రైతులకి చాలా మంచి అవకాశం ఉన్నందున అందరు దీనిని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఆర్డీవో పత్తికొండ భరత్ నాయక్ ఈ వ్యవసాయ సహాయ సంచాలకులు మోహన విజయకుమార్ అలాగే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాంబశివ రెడ్డి బిజెపి అసెంబ్లీ

కాన్వెన్సీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు చక్రాల గ్రామ ఎంపీటీస పిఎసిఎస్ చైర్మన్ రంగన్న మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విజయ లలిత ఆర్ ఐ శ్రీనివాస్ స్వామి , వీఆర్వో కృష్ణ, ఏఈఓ లు రియాజ్ భాష శ్రీనాథులు రైతు సేవ కేంద్రం సిబ్బంది ఎస్ జాకీర్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు చక్రాల గ్రామ రైతులు పాల్గొన్నారు

## సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**




ఆస్పరి మండల కేంద్రంలో స్థానిక సుందరయ్య భవ నందు. సిపిఎం పార్టీమండలకమిటీసమావేశం.. సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా. సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు. కె.వి నారాయణ గారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పందికోన రిజర్వాయర్. కు సంబంధించి పెండింగ్ పనులు చేపట్టేందుకురూ 210 కోట్లతో ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపామని జిల్లా కలెక్టర్. అన్నారు. తక్షణమే ప్రభుత్వం నిధులు విడుదల చేయాలిఅదేవిధంగా పందికోన రిజర్వాయర్ సంబంధించిన పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి అదేవిధంగా పందికొన రిజర్వాయర్ నుంచిఆస్పరి మండలానికి. సాగునీరు తాగునీరు ఇవ్వాలి మండలంలో వెంగలయ దొడ్డి ముత్తుకూరు ఆస్పరి చెరువులకు పైప్లైన్ ద్వారా నీళు వదలాలి వేదవతి ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టాలి నిధులు విడుదల చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది ఆస్పరి మండలాన్ని వేదవతి ప్రాజెక్టులకు చేర్చాలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి 33 గ్రామాల్లో తాగునీటి సమస్య తక్షణమే పరిష్కరించాలి

అదేవిధంగా ఆగస్టు 5వ తేదీన విద్యుత్ స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించాలని సిపిఎం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో.మండల కేంద్రంలో విద్యుత్ ఏఈ ఆఫీసు ముందు. ధర్నాను జయప్రదం చేయాలని. వారు ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి బి బాలకృష్ణ పార్టీ మండల కమిటీ సభ్యులు మల్లేష్ రామాంజనేయులు మధుసూదన్ రెడ్డి మసాలా రవిఈరన్న రవి పాల్గొన్నారు.



## డీఎస్పీ ని కలిసిన ప్రింట్ మీడియా కార్యవర్గం

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ గారిని మైదుకూరు నియోజకవర్గ ప్రింట్ మీడియా అధ్యక్షులు వాసు , గౌరవ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ట్రెజరర్ సునీల్, ఇతర కార్యవర్గ సభ్యులైన విలేకరులు శనివారం మైదుకూరులోని డిఎస్పీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా డిఎస్పిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ పురస్కారాన్ని ఉద్దేశించి డిఎస్పి రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి పత్రిక విలేకరులకు ఒక అవినాభావన సంబంధం ఉందని ఆయన పేర్కొన్నారు. మీరు సమాచార సేకరణ కోసం ఎక్కడెక్కడో తిరుగుతూ వార్తలు సేకరించి వాటిని పత్రికలలో ముద్రించి ప్రజలకు చేరువయ్యేలా చేస్తూ ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఎక్కడ ఎప్పుడు ఎలాంటి సంఘటనలు కానీ అవాంఛనీయ దృశ్యాలు కానీ జరిగినట్లయితే తమ డిపార్టుమెంటు దృష్టికి తీసుకురావాలని వాటిపై తక్షణ చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా విలేకరులను డిఎస్పీ గారు కోరారు. అలాగే వృత్తిరీత్యా మీరు చేస్తున్న పత్రికలలో ఎక్కడైనా మీపై దౌర్జన్యాలు కానీ బెదిరింపులు గాని చేసినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా విలేకరులకు ఆయన పిలుపునిచ్చారు. పత్రికా విలేకరులు అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారదులుగా పనిచేయాలన్నారు. సమాజంలో జర్నలిజానికి ఉన్న విలువ మరో దానికి లేదని అటువంటి విలువలను మీరు కూడా కాపాడుకోవాల్సిన అవసరం మీపైన ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. మైదుకూరు నియోజకవర్గం ప్రింట్ మీడియా విలేకరుల సంఘం అధ్యక్షుడు జి శ్రీనివాసులు వాసు ఈ సందర్భంగా మాట్లాడుతూ కలమే మా బలం, కలమే మా ఆయుధం, కలం తోనే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సమన్వయంతో పని చేస్తామని ఆయన పేర్కొన్నారు. అక్కడక్కడ కొందరు స్వార్థపర రాజకీయ నేతలు మా విలేకరులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అటువంటివి ఎక్కడ జరిగిన పోలీస్ శాఖ వారు తమకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ పత్రిక మిత్రులు నిజాన్ని నిర్భయంగా పత్రికలలో రాస్తున్నామని అది నచ్చని కొందరు మాపై దుష్ప్రచారం చేయడమే కాకుండా మా విలేకరులపై అక్కడక్కడ దౌర్జన్యాలకు దిగుతున్నారని వాసు పేర్కొన్నారు అది పద్ధతి కాదని ఆయన హితోపలికారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గంతో పాటు వివిధ పత్రికలకు చెందిన విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## భర్త వేధింపులు మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హైదరాబాద్ రాచకొండ కమిషనరేట్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా పనిచేస్తున్న మనీషా ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. వారం రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన మనీషా.. చికిత్స పొందుతూ శనివారం మృతిచెందింది. భర్త వేధింపుల కారణంగానే ఆత్మహత్య చేసుకుందని, తమకు న్యాయం చేయాలని ఆస్పత్రి వద్ద కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో పాఠశాలల్లోనికి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులను మరియు తల్లిదండ్రులను తప్ప , మిగతా ఎవరిని అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఈ నిర్ణయం ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ఉందని ఎస్ ఎస్ యు వై జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలపై , విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు బయటికి రాకుండా విద్యార్థుల నోరునొక్కే ప్రయత్నమే ఇదని తెలిపారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో విద్య వ్యాపారాన్ని అక్కడ జరిగే అనేక అన్యాయాలను విద్యార్థి సంఘాలు పట్టుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు. ఇలాంటి ఉత్తర్వుల ద్వారా ఇకనుండి కార్పొరేట్ ప్రైవేట్ వ్యాపారం అన్యాయాలను బయటికి తీసే అవకాశం లేకుండా పోతుందని, ఈ ఉత్తర్వులు ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరించే విధంగా ఉందని తెలిపారు. పాఠశాలల్లో ప్రజాస్వామ్య హక్కులు ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల కోసమే నిత్యం పోరాడి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే విద్యార్థి సంఘాల పై ఇలాంటి అక్షర ఆకాంక్షలు విధించడం తగదన్నారు. వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం ,విద్యాశాఖ మంత్రి ,పాఠశాల విద్యాశాఖ స్పందించి ఈ ఉత్తర్వులను రద్దు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యార్థి యువజన సంఘాలతో కలిసి పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ కుమార్, రంగస్వామి, సోమిరెడ్డి, అజయ్ భాస్కర్, సాయి హర్ష తదితరులు పాల్గొన్నారు

## సత్తెనపల్లి బి ఎస్ పి పార్టీ కమిటీ నియామకం

**సత్తెనపల్లి, ఉదయం న్యూస్, ఆగస్టు 02 :**



బహుజన్ సమాజ్ పార్టీ(బి ఎస్ పి) సత్తెనపల్లి పట్టణ ఇన్చార్జిగా శరత్చంద్ర ని, అలాగే పట్టణ అధ్యక్షులుగా కోటా అఖిల్ ని నియమించినట్లు బి.ఎస్.పి పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు శనివారం మీడియాకు తెలిపారు. ఈ మేరకు వారికి నియామక పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి కుక్కమూడి దేవానంద్, నియోజకవర్గ అధ్యక్షులు తల తోటి కోటేశ్వరావు, ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరావు, బిఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ

**పోరుమామిళ్ల (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



పోరుమామిళ్ల మండలం పుల్లివీడు పంచాయితీ పులివీడు గ్రామంలో. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ లో భాగంగా శనివారం గ్రామంలోని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి చేపట్టిన కార్యక్రమంలో భాగంగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక సంవత్సరంలో ఎలక్షన్లకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని. ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావడం జరిగిందని. ఇప్పుడు మళ్లీ తెలుగుదేశం నాయకులు అభివృద్ధికి తొలి అడుగు అని మళ్లీ ప్రజలను మోసం చేసే దానికి కరపత్రాలు పట్టుకొని వస్తున్నారని. ఇప్పుడు ప్రజలందరూ గమనిస్తున్నారని. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఎలక్షన్లకు ముందు చెప్పిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందని . ఇప్పుడు జగనన్న ముఖ్యమంత్రి కాకపోవడంతో ప్రజలందరూ బాధపడుతున్నారని రైతులకు గిట్టుబాటు ధరలు లేవని . నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగాయని. విద్యారంగం వైద్యరంగం వ్యవసాయ రంగం. పూర్తిగా దెబ్బతిన్నాయని . ఇప్పుడు ప్రజలను పక్కదోవ పట్టించడానికి వైసీపీ నాయకులను కార్యకర్తలను.అక్రమా అరెస్టులు చేస్తూ భయభ్రాంతులను చేస్తున్నారని ఇప్పుడు ప్రజలందరూ గమనిస్తున్నారని సరైన టైంలో ప్రజలే గట్టి బుద్ధి చెప్తారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి. మస్తాన్. బాదుల్లా. బాబు. నబి సాబ్. కే రమణారెడ్డి. బడే సాబ్. రంగారెడ్డి. కృష్ణారెడ్డి. డాక్టర్ మా బు. సీతారాం రెడ్డి.వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ తో రైతుల కళ్ళల్లో ఆనందం



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకంతో రైతుల కళ్ళల్లో ఆనందం నెలకొనిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు లు తెలియజేశారు.శనివారం రోజున మండల వ్యవసాయ కార్యాలయము తుగ్గలి మండలం యందు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కు సంబంధించి రైతులతో సమావేశ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద 7000 రూపాయలు ( సంవత్సరానికి 20వేల రూపాయలు ) పెట్టుబడి సాయంగా రైతుల ఖాతా యందు జమచేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

ఈ అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ డబ్బులు రైతులు తమ పంట పొలాల్లో మందులు పిచికారి చేయడానికి మరియు ఎరువులు వాడటానికి ఎంతో లాభదాయకంగా ఉంటుంది అని తెలియజేశారు.అలాగే పొలం లేని రైతులు ఎవరైనా కౌలుకు పొలం చేస్తున్నట్లయితే కౌలు కార్డులు పొంది తద్వారా రెండు విడతలలో ఈ అన్నదాత సుఖీభవ డబ్బులు కౌలు కార్డులు చేయించుకున్న రైతులకు అందుతాయని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం రైతుల ఖాతాలో డబ్బులు జమవుతాయని వారు తెలియజేశారు.ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని వారు తెలియజేశారు. అన్నదాత సుఖీభవ పథకం మములలో రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని వారు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి గ్రామ సర్పంచ్ రవి,రాష్ట్ర కార్యదర్శి తిమ్మయ్య చౌదరి,తెలుగు రైతు సంఘం ఉపాధ్యక్షులు మనోహర్ చౌదరి,టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్,మాజీ ఎంపిటిసి వెంకటేష్,డీలర్ తిమ్మప్ప,బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మన్న, మండల ఉపాధ్యక్షులు వెంకట రాముడు చౌదరి, తెలుగు యువత మండల అధ్యక్షులు సత్య ప్రకాష్,వెంకటస్వామి, శ్రీనివాసులు గౌడ్,వ్యవసాయ శాఖ సిబ్బంది ఏఈవోలు మల్లేష్,సరస్వతి, విఏఏ సూర్య జయప్రకాష్ రెడ్డి, ఎంపీఈఓ స్రవంతి మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన మేధా డిఫెన్స్ అకాడమీ విద్యార్థి బోగా అశోక్

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



మేధా డిఫెన్స్ అకాడమీలో ఆర్మీ ట్రైనింగ్ తీసుకుంటున్న భోగ అశోక్ కుమార్ ఆగస్టు ఒకటవ తేదీన తమిళనాడులోని ఊటీలో జరిగిన స్పోర్ట్స్ కోట ఆర్మీ ఎంపికలకు హాజరై ఫిజికల్ టెస్ట్ లో ఉత్తమ ర్యాంకు సాధించి ఆర్మీ క్లర్క్ ఉద్యోగానికి ఎంపికయ్యారు .రాబోయే సెప్టెంబర్ నెలలో ఎం ఆర్ సి రెజిమెంట్ లో ఆర్మీ ట్రైనింగ్ తీసుకోనున్నాడు. ఈ విజయం పట్ల మేధా విద్యా సంస్థల చైర్మన్ శ్రీ చెన్నం శెట్టి నరసింహులు మరియు వైస్ చైర్మన్ చెన్నం శెట్టి లక్ష్మీనరసింహ లోకేష్ మరియు ఆర్మీ ట్రైనర్ సోల్జర్ అనిల్ కుమార్ ప్రిన్సిపల్ విజయభాస్కర్ మేధా డిఫెన్స్ అకాడమీ విద్యార్థిని విద్యార్థులు మరియు బోధనేతర సిబ్బంది ఈ విజయం పట్ల అశోక్ ను అభినందించి, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు ,శుభాకాంక్షలు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వం - రైతు సంక్షేమ ప్రభుత్వం : ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట నియోజకవర్గంలో రైతుల ఖాతాల్లో రూ.14.30 కోట్ల అన్నదాత సుఖీభవ నిధులు జమ**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఆగస్టు 2 :**



రైతులు బాగుంటేనే అన్ని వర్గాల ప్రజలు బాగుంటారని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శనివారం నరసరావుపేట మండలం ఇస్సాపాలెం గ్రామంలో అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ముందుగా రైతులకు నరసరావుపేట నియోజకవర్గంలో విడుదలైన రూ. 14.30కోట్ల చెక్కును పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోరుకునే ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) పద్ధతిలో నగదు జమ చేయబడిందన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల కింద మొత్తం రూ. 14.30 కోట్ల నిధులను విడుదల చేసినట్లు ప్రకటించారు. ఈ నిధులను చెక్కుల రూపంలో అర్హులైన రైతులకు అందజేశారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలవుతున్న ఈ పథకాల ద్వారా ఒక్కో రైతుకు రూ. 7,000 నగదు జమ చేయబడినట్లు ఆయన తెలిపారు. ఈ మొత్తంలో పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ. 2,000 మరియు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 5,000 అందిస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిన్న, సన్నకారు మరియు కౌలు రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రవేశపెట్టిన ఒక ప్రధాన సంక్షేమ కార్యక్రమంఅని అన్నారు. ఈ పథకం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజనతో అనుసంధానం చేయబడి, రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం ద్వారా వారి జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ నిధులు రైతులు ఖరీఫ్, రబీ పంటల సాగు కోసం విత్తనాలు, ఎరువులు, పంటల సంరక్షణ ఖర్చులు మొదలైన వాటికి ఉపయోగపడతాయని తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. “రైతులు దేశానికి వెన్నెముక. వారి ఆర్థిక భరోసా కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పీఎం కిసాన్ పథకంతో కలిపి ఈ నిధులు రైతులకు పెట్టుబడి సాయంగా ఉపయోగపడతాయి,” అని ఆయన అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఈ పథకం కింద 20,425 మంది రైతులు లబ్ధి పొందినట్లు తెలిపారు. ఈ రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 7,000 చొప్పున జమ చేయబడినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొత్తం రూ. 20,000 ను మూడు విడతలుగా సంవత్సరానికి రైతులకు అందజేయడం జరుగుతుందని, ఈ మొత్తంలో పీఎం కిసాన్ ద్వారా రూ. 6,000 మరియు అన్నదాత సుఖీభవ ద్వారా రూ. 14,000 రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## భూ భారతి అప్లికేషన్ డిస్పోజల్ ప్రక్రియ గూర్చి ఆర్డీవోలు, తహసిల్దార్లు ఇతర రెవెన్యూ అధికారులతో

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు.**



**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఅప్లికేషన్ ప్రక్రియలో మిస్సింగ్ సర్వే నంబర్, పెండింగ్ మ్యుటేషన్, సక్సేషన్, డిఎస్, ఫీల్డ్ ఎంక్వైరీ, చేంజ్ ఆఫ్ నేమ్ ఎక్స్టెండ్, కరెక్షన్, నేషన్ ఖాతా, పిఓబి, సాదా బైనమా ఇతరత్రా అప్లికేషన్ లు తహసీల్దార్, ఆర్డీఓ, ఏసి రెవెన్యూ లాగిన్ లో ఉన్న పెండింగ్ అప్లికేషన్ లు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూ భారతి చట్టం లోని మార్గదర్శకాల ప్రకారమే అప్లికేషన్ డిస్పోసల్ ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# అల్పాహారం ఏర్పాటు

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి, కొల్లాపూర్ నియోజక వర్గాలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ శంకుస్థాపనల నిమిత్తం శనివారం నియోజకవర్గానికి వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని, జూపల్లి కృష్ణారావు ని, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ని, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి శాలువాలతో సన్మానించి స్వాగతం పలికిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి . తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కి బివనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క దగ్గర చర్చించడం జరిగిందిఈ సందర్భంగా వారికి వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి అల్పాహారం ఏర్పాటు చేశారు

# అర్హత కలిగిన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపు

**మద్దికేర:ఉదయం న్యూస్:**



అర్హత కలిగిన ప్రతి ఒక్క రైతుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం వర్తిస్తుందని మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు.మండల కేంద్రమైన మద్దికెర గ్రామం నందు శనివారం రోజున రైతుసేవ కేంద్రం–2 నందు ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారు వారణాసిలో మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరయ్యపాలెం గ్రామం నందు అన్నదాత సుఖీభవా – పీఎం కిసాన్ మొదటి విడత డబ్బులను నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని ఆయన రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమన్ని మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు మరియు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ వీక్షించారు.మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున 5వేల రూపాయలు మరియు పీఎం కిసాన్ కింద 2 వేల రూపాయలు కలిపి 7వేల రూపాయలు అన్నదాతలకు సహాయంగా నేరుగా రైతుల ఖాతాలలో ప్రభుత్వాలు జమ చేస్తున్నాయని ఆయనకు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలొ తహసీల్దార్ గుండాల నాయక్,ఎంపీడీవో స్వర్ణలత,జిల్లా కార్యదర్శి గూడూరు ధనుంజయుడు, మాజీ జెడ్పిటిసి రాజన్న యాదవ్,సొసైటీ చైర్మన్ ఆకుల ఆనంద్,నాయకులు లక్ష్మీనారాయణ, గద్దం రామాంజినేయులు,చంద్రశేఖర్ గౌడ్, పారా రాఘవేంద్ర,భీమరాజు, రంగయ్య, బొమ్మనపల్లి సర్పంచ్ ఆంజనేయులు, తదితర టిడిపి నాయకులు,రైతుసేవ కేంద్రం సిబ్బంది మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 29 వ వార్డులో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**ఉదయం న్యూస్ వనపర్తి**



.వనపర్తి పట్టణం 29 వ వార్డు కు చెందిన రిటైర్డ్ ఆర్టిసి ధర్మన్న అనారోగ్యం బాగలేకపోడంతో ఇట్టి విషయం తెలుసుకొని నేడు వారి నివాసానికి వెళ్లి కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరార్శించడం జరిగినది. వనపర్తి పట్టణం , 29 వ వార్డుకు చెందిన %BRSV% రాష్ట్ర కార్యదర్శి భాగ్యరాజు వాళ్ళ అమ్మ కలవతమ్మ కి (మోకాలు కీలు మార్పిడి సర్జరీ)కావడంతో ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరార్శించడం జరిగినది.వనపర్తి పట్టణం 29 వ వార్డు కు చెందిన సయ్యద్ జమీల్ తల్లి బాగలేకపోడంతో ఇట్టి విషయం తెలుసుకొని నేడు వారి నివాసానికి వెళ్లి కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరార్శించడం జరిగినది. మాజీ మంత్రి వెంట వాకిటి శ్రీధర్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి,ఉంగ్లం తిరుమల్, నీల స్వామి, చిట్యాల రాము, యువ నాయకులు ఆలిం, నందిమల్ల సుబ్బు,రాహుల్ ముద్దుసర్,సంతోష్,ముని కుమార్, సతీష్,శివ గౌడు,లక్ష్మణ్ గౌడ్, కడుకుంట్ల వెంకట్ సాగర్ వార్డు పెద్దలు నాయకులు తదితరులు ఉన్నారు.

# అయ్యో పాపం అనే వారే లేరు వైసీపీ నేతల స్వయంకృతం.!

**అమరావతి, ఉదయం న్యూస్**



మాజీ మంత్రిని రెండున్నర నెలల నుంచి జైల్లో పెట్టారని జగన్ రెడ్డి వాపోయారు చిన్న చిన్న కేసులు పెట్టారని అన్నారు. తమ పార్టీ నేతల్ని ఎలా అరెస్టు చేశారో చెప్పుకొస్తున్నారు. వంశీ దగ్గర నుంచి చాలా మంది పేర్లు చెప్పారు. అయితే ఇలా అరెస్టు అవుతున్న వారిలో ఒక్కరిపైనైనా తప్పుడు కేసులు పెట్టారని కానీ, అరెస్టు చేయడం రాజకీయ కక్ష అని కానీ ప్రజలు అనుకోవడం లేదు ఎలాంటి స్పందనా లేదు. కనీసం సానుభూతి వస్తుందని అనుకున్నారు. అది కూడా రావడం లేదు. ఎందుకిలా?

జైలుకెళ్తున్న వారిపై కనీసం జాలి పడకుండా చేస్తున్న జగన్ రాజకీయాలు ఆలోచనతో చేయాలి కానీ ఆవేశంతో కాదు. జగన్ రెడ్డి మంత్రుల ఇళ్ల పైకి వెళ్లి హత్యలు చేస్తామని నెల్లూరులో నిలబడి హెచ్చరించారు. ఇలాంటి మైండ్ సెట్ తోనే పాలన చేశారు. ముఖ్యమంత్రి గా ఉండి ప్రతిపక్ష నేత ఇళ్లు, టీడీపీ కార్యాలయాలపై దాడులు చేయించారు. జగన్ మూర?త్వానికి బాధితుడు కాని టీడీపీ నేత లేరంటే ఆశ్చర్యం లేదు అలాంటి పరిపాలన సాగించారు. ఆ అరాచకం భరించలేకనే ప్రజలు గట్టిగా దెబ్బకొట్టారు ఇప్పుడు అరాచకాలు చేసిన వాళ్లంతా జైలు పాలవుతున్నారు.

ఇది తక్కువే అని ప్రజలు అనుకునేలా చేస్తున్న వైనం తాము తప్పు చేయలేదని తమను వేధిస్తున్నారని చెప్పుకోవాలని వైసీపీ నేతలనుకుంటున్నారు. కానీ అరెస్టు అయిన వారెవర్నీ బలవంతంగా అరెస్టు చేయలేదు. సుప్రీంకోర్టు వరకూ వెళ్లి బెయిల్ లభించక పోవడంతోనే తప్పనిసరిగా అరెస్టు అవుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో ప్రజలు అక్రమ అరెస్టులు అని అనుకోగలరా? ఎలాగైనా ప్రజల్లో సానుభూతి వస్తుందని ఆశించేవారు ఉంటారు. కానీ అది కూడా రాకుండా జగన్మోహన్ రెడ్డి అరాచకాలు చేసి అది చేస్తాం. ఇది చేస్తామని హెచ్చరిస్తున్నారు. చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లుగా ఉంటున్న వారి డైలాగుల్ని విని ప్రజలు కూడా వీళ్లకు ఇంత కంటే ఎక్కువ జరగాలని శాపనార్థాలు పెడుతున్నారు.

జగన్ తవ్వుతున్న గొయ్యి ఎలాంటిదో నేతలకు అర్థం కావడం లేదా?

జగన్ రెడ్డి అవినీతికి, వికృత మానసిక ఆనందానికి

బలయ్యేవారే ఎక్కువగా ఉన్నారు. స్వయంగా తాము తప్పులు చేసి జైలుకెళ్లిన వాళ్లు ఎవరూ లేరు.

వంశీ అయినా, నరకం చూడబోతున్న కొడాలి నాని అయినా, ఇప్పటికే జైలు పాలయిన, పోసాని అయినా, కాకాణి అయినా, ఎవరైనా జగన్ రెడ్డి కోసం చేసిన పనుల వల్లనే అనుభవించారు. ఇప్పుడు వారెవరిపై కుటుంబసభ్యుల్లో అయినా సానుభూతి ఉండే అవకాశం లేదు. ఇదంతా జగన్ నిర్వాకమే. ఇప్పటికైనా తెలుసుకుంటే భవిష్యత్ ను అయినా కాస్త గౌరవంగా ఉంచుకుంటారు లేకపోతే, ప్రజలు కూడా పాపం అనలేని దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటూనే ఉంటారు.

# సిద్దిపేట పట్టణం లో విపంచి కళానిలయం లో జరిగిన మహిళా యోగ పోటీ కార్యక్రమమం లో పాల్గొన్న

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు
కరోనా ప్రజల జీవితాల్లో అనేక మార్పులను తెచ్చింది.
మన రోజూవారి దినచర్యలో మార్పు ఉండాలి, ఆరోగ్యం పట్ల క్రమశిక్షణ ఉండాలని కరోనా ప్రపంచానికి నేర్పించింది.
అభివృద్ధి అంటే నాలుగు కాలేజీలు, నాలుగు రోడ్లు, నాలుగు స్టేడియంలు కట్టడం కాదు ప్రజల జీవన ప్రమాణాలు మారాలి. ఆరోగ్య సిద్ధిపేటే..అభివృద్ధి సిద్ధిపేట ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అది అభివృద్ధి ప్రజలు ఆరోగ్యంగా ఉండటం కూడా అభివృద్ధిలో భాగమే. పెద్దలు ఆరోగ్యమే మహా భాగ్యం అన్నారు. లక్షలు ఖర్చుపెట్టి హాస్పిటల్లో నయం చేసుకునే కన్నా స్వీయ క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని కాపాడుకోండి. పిల్లలు ఫిజికల్ గేమ్స్ ఆడటం మానేసారు. ఆన్లైన్ గేమ్స్ మొదలు పెట్టారు. ఇవ్వాళ తల్లులు కూడా పిల్లలకు స్మార్ట్ ఫోన్ ఇవ్వడం పిల్లలకు అన్నం తినిపించడం ఈజీ అయ్యింది కానీ అది మంచిది కాదు.
యోగా మనలో మానసిక ఒత్తిడిని దూరం చేస్తుంది యోగా చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని, మన శరీరాన్ని బాగా ఉంచుకోవచ్చు మంచం మీద పడ్డాక ఎంత బాధ పడ్డా ఎం కాదు
అందుకే తప్పకుండా అందరూ యోగా చేయడం నేర్చుకోవాలి ప్రతిరోజూ అవుట్ డోర్స్ గేమ్స్ ఆడాలి.
జంక్ ఫుడ్ తినవద్దు మితమైన ఆహారం అమితమైన ఆరోగ్యం
వాకింగ్ యోగా లాంటివి అవసరం పిల్లలకు చదువుతో పాటు ఆరోగ్యం కూడా అవసరం కాబట్టి గేమ్స్ లాంటివి ఆడించాలి. జీవితంలో ఒడిదొడుకులు నేర్చుకుంటారు యోగా, గేమ్స్ వల్ల ఓటమిని జీర్ణించుకునే శక్తి వస్తుంది ఆన్ లైన్స్ గేమ్స్ ఆడకండి. సిద్ధిపేట ఈరోజు జాతీయ స్థాయిలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉంది
ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమైన వారిని అభినందిస్తున్నాను
మీకు నా సహకారం ఎల్లపుడూ ఉంటుందిఎందుకంటె ఆరోగ్యం ఉంటె అందరూ బాగుంటారు.

# పాఠశాలలోకి పాలిటిక్స్ నో ఎంట్రీ

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



PROCEEDINGS OF THE DIRECTOR OF SCHOOL EDUCATION
ANDHRA PRADESH : MANGALAGIRI
Present: Sri Vijay Rama Raju V, IAS
Rc.No.30/67/2025-A&I. Dated:01.08.2025

1. Restricted Entry:

Photographs with children are strictly prohibited.

2. Redressal of Grievances:

3. Prohibition of Political Symbols:

VIJAY RAMA RAJU V
Director of School Education

To
All the Regional Joint Directors of School Education in the State.
All the District Educational Officers in the State.

పాఠశాల ఆవరణలోకి తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు తప్ప ఏ ఇతర అనధికారిక వ్యక్తులను అనుమతించరాదని రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. ఇటువంటి రాజకీయ పార్టీ నాయకులు కానీ వివిధ రకాల ఆర్గనైజేషన్ల వ్యక్తులను కానీ పాఠశాలలోకి అనుమతించరాదని ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో స్పష్టంగా పేర్కొంది. ఈ ఆదేశాలను ఆయా పాఠశాలల హెడ్మాస్టర్లు ప్రిన్సిపల్ కచ్చితంగా పాటించాలని ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో పేర్కొంది. అలాగేరాజకీయ పార్టీల గుర్తులు, వస్తువుల ప్రదర్శన నిషేధం చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిన ది. స్టూడెంట్ ఆర్గనైజేషన్స్ సంబంధించిన వ్యక్తులు కూడా ఆయా పాఠశాలల హెడ్మాస్టర్ల అనుమతి లేకుండా లోనికి రాకూడదని వాటిని సైతం ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో స్పష్టంగా పేర్కొంది.
ప్రధానోపాధ్యాయులు ఈ జీవోపై హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాలల్లో ముఖ్యంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన విద్యార్థి సంఘాల నాయకుల పెత్తనం ఎక్కువ అయినదని దానిని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం కట్టడి చేసే విధంగా జీవోలు విడుదల చేయడం చాలా మంచి పని చేసిందని పలువురు పేర్కొంటున్నారు.

# సిపిఐ కర్నూలు జిల్లా 24 మహాసభలు జయప్రదం చేయండి.

**దేవనకొండలో సీపీఐ జిల్లా మహాసభల గోడపత్రికలు ఆవిష్కరణ.**



ఉదయం న్యూస్ :దేవనకొండ ఆగస్టు 2

కర్నూలు నగరంలో ఈనెల 9,10,11 వ తేదీల్లో జరిగే సిపిఐ 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం.నరసరావు లు కోరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయం నందు సిపిఐ జిల్లా మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పేద ప్రజలు, రైతాంగ సమస్యల పరిష్కారం కై పాలక ప్రభుత్వాల పట్ల అనేక పోరాటాలు సీపీఐ నిర్వహించి%శీ%దన్నారు. బ్యాంకుల జాతీయకరణ, భూ సంస్కరణ చట్టం అమలు కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికై నిధులు కేటాయించాలని,యువత కు విద్య,వైద్యం, ఉపాధి హక్కులకై,పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై భవిష్యత్ పోరాట రూపకల్పన చేయడంలో భాగంగా సిపిఐ జిల్లా మహాసభలు వేదిక కానున్నాయని వారన్నారు. కావున రైతులు,ప్రజలు సీపీఐ జిల్లా మహాసభలలో అధికంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై. కండప్ప, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు వీ. రాజశేఖర్, కృష్ణ ,సీనియర్ నాయకులు ప్రసాద్ ,వీరాంజి, విద్యార్థి యువజన సంఘాల నాయకులు భాస్కర్ ,మధు, రామంజి, రవి ,ప్రజా సంఘాల నాయకులు భాష ,విజయ్, హనుమప్ప, మద్దిలేటి, శ్రీనివాసులు, సీనయ్య శెట్టి, అంజనేయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు: ప్రిన్సిపల్, కె.వి. సుబ్బారావు.

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**




మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కెవి సుబ్బారావు తెలిపారు. కళాశాలలో సివిల్ ఎలక్ట్రికల్ తదితర కోర్సులు ఖాళీ సీట్లు భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఈనెల 5వ తేదీ ఉదయం 9 .30గంటల నుండి స్వీకరిస్తామన్నారు కేటగిరి వారిగా 4700 రూపాయలు వరకు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 5 నకళాశాలలో నిర్వహించే స్పాట్ అడ్మిషన్ కు అన్ని ఒరిజినల్ పత్రాలతో పాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలతో ఉదయం 10 గంటలకు స్వయంగా హాజరు కావాలన్నారు. పాలిసెట్ 2025లో ఉత్తీర్ణత
సాధించిన వారికి ప్రాధాన్యత కల్పిస్తామని 10వ తరగతి పాస్ అయినా విద్యార్థులు కూడా స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియలు పాల్గొన వచ్చునని తెలిపారు . పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్ష రాయని వారు కూడా అర్హులన్నారు. సెల్ నెంబర్7075922670 ను సంప్రదించగలరు తెలిపారు

# పోలీస్ కానిస్టేబుల్ కు ఎంపికైన తెర్నేకల్ యువకులకు గ్రామ సర్పంచ్ శుభాకాంక్షలు

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఆగస్ట్ 2**






తెర్నేకల్ గ్రామంలో ఆరు మంది పోలీస్ కానిస్టేబుల్ ఎంపికైనందుకు గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్ ఆ యువకులకు అభినందనలు తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే గ్రామంలో ఆరు మంది పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికైనందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. వారి తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలం అందిందన్నారు. 1.వడ్డే రవి తేజ 140 మార్కులు 2.పైఇంటి మహేష్ 138 మార్కులు 3.కురువ గురుస్వామి 130 మార్కులు 4.చాకలి వీరన్న 127 మార్కులు 5.బెస్త వీర శేఖర్ 127 మార్కులు 6.ఎరుకల రాజశేఖర్ 124.5 మార్కులు సాధించారన్నారు. యువకుల కష్టానికి ప్రతిఫలం దక్కిందని రైతు కుటుంబంలో పుట్టిన వీళ్లకు ప్రజల సమస్యలు తెలుసుకొని న్యాయంగా అనుకూలంగా పరిష్కరిస్తారని అలాగే వీరు చేసే సర్వీసులో చట్టాన్ని గౌరవించి ప్రజలకు చట్ట ప్రకారంగా న్యాయం చేసి గ్రామానికి మరింత మంచి పేరు తీసుకుని రావాలని కోరారు.

# పిడుగురాళ్ల లో అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం

**ముఖ్య అతిథులుగా గురజాల ఎమ్మెల్యే యరపతినేని, టి.టి.డి బోర్డు సభ్యులు జంగా**

**రైతులకు చెక్కులు పంపిణీ చేసిన యరపతినేని, జంగా, కూటమి నాయకులు**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 02 :**




పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్ల పట్టణం జానపాడు రోడ్డులోని శుభమస్తు కల్యాణమండపం నందు ఏర్పాటు చేసిన "అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్" పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తోపాటు టీటీడీ బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000ల ఆర్థిక సాయం చేస్తామని ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ లోని హామీ "అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్" పథకం శనివారం తో ప్రారంభం అయినదని వారన్నారు. 46,85,838 మంది రైతుల ఖాతాల్లో మొదటి విడతగా రూ.3,174.43 కోట్లు జమ కానున్నాయి అని టి. టి.డి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల జడ్పీటీసీ జంగా వెంకటకోటయ్య, తెలుగుదేశం పార్టీ యువ నేత యరపతినేని నిఖిల్ తోపాటు నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పులికూరి కాంతారావు, పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త సుబ్బారావు, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరాస్వామి, జనసేన పార్టీ నాయకులు కటకం అంకారావు, వసాయ శాఖ అధికారులు, మండల అధికారులు మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డి కుమార్తెకు రూ.17 కోట్ల జరిమానా? కేసులు అదనం.!

ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి, ఉదయం న్యూస్



విజయసాయిరెడ్డి చేసిన నిర్వాకానికి ఆయన కుమార్తె ఇప్పుడు భారీగా మూల్యం చెల్లించాల్సి వస్తోంది. సముద్ర తీరంలో సీఆర్జెడ్ నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టిందుకు విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డికి పదిహేడునున్న కోట్ల మేర జరిమానా విధించారు. హైకోర్టు ఆదేశాల మేరకు నియమితులైన కమిటీ ఈ ఈ మేరకు సిఫారసు చేసింది. బీచార్ లో అక్రమ నిర్మాణాలు చేసినందుకు రోజుకు లక్షా ఇరవై వేల చొప్పిన 1455 రోజుల పాటు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. నిర్మాణాల కోసం తవ్విన ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిఉంది. అవి పూర్తయ్యే వరకూ అదనంగా రోజుకు రూ. లక్షా ఇరవై వేలు కట్టాల్సి. మూడు నెలల్లోనే పునరుద్ధరించక పోతే జరిమానా రెట్టింపు చేస్తారు.

వైసీపీ హయాంలో తమకు ఎదురే లేదని అనుకున్నారు వైసీపీ నేతలు. జగన్ రెడ్డి రుషికొండకు గుండు కొడితే, విజయసాయిరెడ్డి బీచ్ ను కబ్జా చేశారు. కుమార్తె పేరు మీద భారీ రిసార్ట్స్ ను నిర్మించేందుకు అన్ని రకాల నిబంధనలు ఉల్లంఘించారు. బీచ్ లో చాలా తోతుగా తవ్వి గోడలు కూడా నిర్మించుకున్నారు. ఇప్పుడు అదంతా నిబంధనలకు విరుద్ధమని, పర్యావరణానికి తూట్లు పొడిచారని తేలడంతో ఆయన కుమార్తె పై ఇప్పటికే కేసులు నమోదు చేశారు జరిమానా చెల్లించాల్సి ఉంది. చెల్లించకపోతే రెట్టింపు చేస్తారు.

కోర్టు ఆదేశాలతో బీచ్ లో నిర్మాణాలు తొలగించినప్పటికీ వ్యర్థాలను ఇంకా అక్కడే ఉంచారు. ఇది కూడా పర్యావరణ కమిటీకి తన నివేదికలో తెలిపింది. బీచ్ లో గోడను కింద నుంచి తొలగించడానికి అవసరమ్యే ఖర్చును కూడా నేహారెడ్డి డిపాజిట్ చేయాల్సి ఉంది. అధికారం ఉందని ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తే ఎప్పటికైనా చట్టం చేతులు పట్టేస్తుందని విజయసాయిరెడ్డి వ్యవహారమే ఉదాహరణగా నిలుస్తోంది.

## ఈ నెల 4న తెలంగాణ కేబినెట్ భేటీ:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఆగస్టు 4న తెలంగాణ కేబినెట్ భేటీ తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది కాళేశ్వరం కమిషన్ నివేదికపై కేబినెట్ ప్రత్యేక భేటీ నిర్వహించనుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అధ్యయనం కోసం కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీలో సభ్యులుగా నీటిపారుదలశాఖ సెక్రటరీ, న్యాయశాఖ సెక్రటరీ, జీఏడీ సెక్రటరీ ఉన్నారు. ఈ కమిటీ ఆగస్టు 4న రాష్ట్ర మంత్రివర్గానికి తన నివేదికను సమర్పించనుంది. ఆ తరువాత క్యాబినెట్ సమావేశంలో నివేదికలోని సూచనలు సిఫార్సులపై చర్చించనున్నారు.

## అన్నదాత సుఖీభవ విధుల విడుదల

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం లో పీఎం కిసాన్ సమ్మన్ నిధి అన్నదాత సుఖీబవ పథకం 20 వ విడత విడుదల కార్యక్రమం లో మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, రాష్ట్ర మార్కుఫెడ్ డైరెక్టర్ శశిభూషణ్, బీజేపీ జాతీయ నాయకులు బీపీ ప్రతాప్ రెడ్డిలు శనివారం పాల్గొన్నారు. .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం నరేంద్ర మోడీ నాయకత్వం లో కేంద్రం రైతులకు 20 దపాలుగా నిధులు ఇవ్వడం శుభపరిణామన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా అదనపు సహాయం అందింస్తున్నారని వారు అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షాపాతీ అని ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమం లో కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు రైతులు పాల్గొన్నారు

## పత్తికొండ లో అన్న క్యాంటీన్ కు ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ భూమి పూజ

పత్తికొండ నూర్:(ఉదయంన్యూస్)



పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో 65లక్షల నిధులతో ప్రతి రోజు ఒక పూటకు 3వందల మందికి పైగా 5 రూపాయలకే ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం అందించాలన తపనతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నారని ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ అన్నారు. పత్తికొండ పట్టణంలోని గ్రామ పంచాయితీ సమీపంలో అన్న క్యాంటీన్ కు ఎంఎల్ఏ కే ఈ శ్యాం కుమార్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తెరిచేందుకే అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకు టిఫిన్ ఐదు రూపాయలకు భోజనం అందిస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో అన్న క్యాంటీన్లను నిర్వీర్యం చేసి పేదవాడి కడుపు కొట్టారని అన్నారు. ఇప్పటివరకు పట్టణాలకు, జిల్లా కేంద్రాలకు పరిమితమైన అన్న క్యాంటీన్లను మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయడం చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ,ఎంపీడీవో ,పంచాయతీ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల ఆగస్టు12న విశ్వకర్మ జేఏసీ పాదయాత్రను విజయవంతం చేయండి....

ఉదయం న్యూస్ వనపర్తి



విశ్వకర్మ జేఏసీ రాయబండి పాండురంగ చారి.... నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున అంబేద్కర్ విగ్రహం దగ్గర విశ్వకర్మ జేఏసీ ఆధ్వర్యంలో రాయబండి పాండురంగ చారి తోపాటు దన్నోజు అరవింద్ చారి, రవికుమార్ చారి, మోహనా చారి, అజయ్ కుమార్ చారి, ఓం ప్రకాష్ చారి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల ఆగస్టు 12 తేదీ మంగళవారం రోజున శ్రీకాంతాచారి చౌరస్తా ఎల్బీనగర్ నుండి అమరవీరుల స్థూపం హైదరాబాద్ వరకు మహా పాదయాత్ర ఉంటుందని ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని అన్నారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలి. తెలంగాణ అమరుడు శ్రీకాంత్ చారి విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలి. అలాగే విశ్వబ్రాహ్మణ సహకార సొసైటీ కార్పొరేషన్లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి. పాలకమండలి ఏర్పాటు చేయాలి. విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనానికి 10 కోట్లు నిధులు కేటాయించాలి, నిర్మాణం చేపట్టాలి. విశ్వకర్మలకు ఎలాంటి షరతుల్లేకుండా కోటి రూపాయల వరకు రుణాలు ఇవ్వాలి అని పలు డిమాండ్లతో కూడిన అంశాలతో విశ్వకర్మ జేఏసీ ఆధ్వర్యంలో పాదయాత్ర ఉంటుందని జిల్లా వ్యాప్తంగా అందరు పెద్ద ఎత్తున కదిలి రావాలని పాదయాత్రను విజయవంతం చేయాలని రాయబండి పాండురంగ చారి అన్నారు.

# మహిళల రక్షణే షీటీమ్ ముఖ్య ఉద్దేశం

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

మహిళల రక్షణకు పెద్దపీట ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తాం

మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి స్కూల్ లలో కాలేజీలలో మరియు గ్రామాలకు వెళ్లి మహిళలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి అవగాహన కల్పిస్తున్న సిద్దిపేట జిల్లా షీటీమ్ బృందాలు..

బాలికలు, మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే

ర్యాగింగ్, ఇవిటిజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేయాలి.

సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది 7/2025, జులై నెలలో వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు:

సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా

జిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా.

ఈవిటీజర్స్ 43 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించి, 43 ఈ పెట్టి కేసులు నమోదు చేయడం జరిగింది.

హాట్స్పాట్ 50,

షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 315 సార్లు సందర్శించడం జరిగింది.

షీ టీమ్స్ 64 వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది.

సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్లవారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుంది.

సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో ప్రైవేట్ స్కూల్, ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్,ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు



పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు.

ఫోక్సో, లైంగిక వేధింపులకు గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న సిద్ధిపేట భరోసా సెంటర్.

మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్

లైంగిక దాడులకు గురి అయిన బాధ్యతలకు భరోసా కల్పించడంతోపాటు వారికి భరోసా కేంద్రము స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహయ సహకారాలను అందిస్తుంది.

భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098, డయల్ 100, నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు.

స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో, గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు జులై నెలలో 28 ఫిర్యాదులు వచ్చాయి వాటిలో నుండి భార్యాభర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి 22,కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు

# రియల్ ఎస్టేట్ రంగం ఈ రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్నది

ఉదయం న్యూస్ వనపర్తి



రాష్ట్రంలో కుప్పకూలిన రియల్ ఎస్టేట్ రంగం రాష్ట్రంలో లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న రియల్ ఎస్టేట్ రంగం నేడు అగమ్య గోచర పరిస్థితిలో ఉంది రియల్ ఎస్టేట్లో పెట్టుబడి పెట్టిన వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఎందుకు గల ముఖ్యమైన కారణం ప్రభుత్వం యొక్క అనాలోచిత నిర్ణయాల వల్ల పూర్తిగా దెబ్బతిన్నది రాష్ట్రానికి రెవెన్యూను అందించే రిజిస్ట్రేషన్ రంగం దిక్కుతో తోచని పరిస్థితిలో ఉంది గతంలో కంటే ప్లాట్ల క్రయ విక్రయాలు చాలావరకు ఆగిపోయి ఉన్నాయి గతంలో ఉన్న ప్లాట్ రేట్లకు ఇప్పుడున్న ప్లాట్లు రేట్లకు చాలా వ్యత్యాసం ఉంది ఇంతకుముందు ఎక్కువ ధరకు అమ్ముడుపోయిన ప్లాట్లు ఇప్పుడు చాలా తక్కువ ధరకు అంటే పెట్టుబడి కంటే తక్కువ ధరకు రేట్లు రావడం దానివల్ల పెట్టుబడిదారులు చాలా ఇబ్బందులు పడడం వాటిపై ఆధారపడ్డ కమిషన్ దారులు మధ్యవర్తులు జీవనోపాధిని కోల్పోయి ఎటూ తేల్చుకోలేని పరిస్థితిలో ఉన్నారు దేశంలోనే రియల్ ఎస్టేట్ రంగానికి ఒక గొప్ప దిక్సూచిగా ఉన్న హైదరాబాద్ నగరం నేడు మూడో స్థానానికి పడిపోయింది ఎందుకు గల ముఖ్య కారణం రేవంత్ సర్కారు తీసుకున్న దూకుడు చర్యల వల్ల సామాన్యులు ప్లాటు తీసుకోవడానికి జంకుతున్నారు గతంలో ఇండ్ల నిర్మాణం చాలా ఎక్కువ జరిగే ప్రాంతాలు ఈరోజు చాలా తక్కువ నిర్మాణాలకు పరిమితమయ్యాయి దీనికి గల ముఖ్య కారణం ప్రజలలో ఏర్పడ్డ భయం ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగంపై స్పష్టంగా తమ వైఖరిని తేలపడంలో విఫలమైంది ముఖ్యంగా మన వనపర్తి పట్టణంలో రియల్ ఎస్టేట్ పై ఆధారపడి చాలా కుటుంబాలు జీవిస్తున్నారు అలాంటి వారికి జీవనోపాధి లేక వారు చాలా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని రియల్ ఎస్టేట్ పై దృష్టి సారించి రంగాన్ని పునరుద్ధరించే ప్రయత్నం చేయాలి లేకపోతే రాబోయే రోజులలో ప్రభుత్వంప్రజా ఆగ్రహంనాకు గురికాక తప్పదు.

షేక్ జహంగీర్

వనపర్తి జిల్లా BRS నాయకులు.

Ex వక్స్ఆస్తుల రక్షణ మరియు కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు



## ముఖ్యమంత్రిని కలిసిన బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి

కడప జిల్లా పర్యటనలో భాగంగా జమ్మలమడుగు నియోజకవర్గానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బద్వేల్ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కాశినాయన జ్యోతి క్షేత్రానికి అటవీ అనుమతులు, సోమశిల వెనుక జలాల హామీ, హౌస్ సైట్స్ రెగ్యులరైజేషన్, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు ఇండస్ట్రీల ఏర్పాటు, బ్రహ్మ సాగర్ నుండి అన్ని చెరువులు నింపడానికి అవసరమైన లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని తదితర అంశాలపై ముఖ్యమంత్రి గారికి విజ్ఞాపన పత్రం అందజేశారు.

## ఉప ఎన్నికలకు సిద్ధం కావాలని కెసిఆర్ పిలుపు.!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ధీమా వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ 3 నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, కేసీఆర్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ భేటీలో జూబ్లీహిల్స్ సహా 11 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు జరగడం ఖాయమని, అందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చినట్లు సమాచారం.

బనకచర్ల ప్రాజెక్టుపై ఉద్యమ పిలుపు!

ఉప ఎన్నికల సన్నద్ధతతో పాటు, కేసీఆర్ బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని కూడా ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఉద్యమించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చినట్లు తెలుస్తోంది. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు, దాని వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించినట్లు సమాచారం. ఈ అంశంపై భవిష్యత్తు కార్యాచరణను కూడా చర్చించినట్లు తెలుస్తోంది.

రాజకీయ వ్యూహాలు భవిష్యత్ కార్యాచరణ

రాబోయే ఉప ఎన్నికలు, బనకచర్ల ప్రాజెక్టు అంశంపై కేసీఆర్ పార్టీ ముఖ్య నేతలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించినట్లు తెలుస్తోంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడే అవకాశం ఉందని, తద్వారా ఆయా నియోజకవర్గాల్లో తిరిగి ఎన్నికలు జరుగుతాయని కేసీఆర్ గట్టిగా విశ్వసిస్తున్నారు. ఈ ఉప ఎన్నికలను బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా మార్చుకోవడానికి అవసరమైన వ్యూహాలపై చర్చించినట్లు సమాచారం. ఇది తెలంగాణ రాజకీయాల్లో కొత్త మలుపునకు దారితీసే అవకాశం ఉంది.

## వితంతు పింఛన్లను పంపిణీ చేసిన ఉన్నం చంద్రశేఖర్



బేతంచర్ల, ఉదయం న్యూస్:

బేతంచర్ల మండల పరిధిలోని బలపాల పల్లె గ్రామంలో శనివారం నాడు సహకార సంఘం అధ్యక్షుడు ఉన్నం చంద్రశేఖర్, టిడిపి సీనియర్ నాయకుడు పోలూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బలపాలపల్లి గ్రామానికి చెందిన 9 మంది వితంతు మహిళలకు పించను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ఇచ్చిన మాట

ప్రకారము పథకాలన్నీ కూడా నెరవేరుస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము ప్రవేశపెట్టబోతున్న ఘనత చంద్రబాబు నాయుడుదిఅని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి నాయకుడు ఈశ్వరయ్య, పంచాయతీ కార్యదర్శి నాగ ప్రసాద్, వెల్ఫేర్ అసిస్టెంట్ బాల సుబ్రహ్మణ్యం, కొలుములపల్లి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటికి వెళ్లి వితంతు ఫించన్ అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

బద్వేలు ఉదయం ప్రతినిధి



జమ్మలమడుగు మండలం, గూడెంచెరువు గ్రామంలో ఉల్సాల అలివేలమ్మ అనే లబ్ధిదారు ఇంటికెళ్లి వితంతు పెన్షన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులతో సీఎం కాసేపు ముచ్చటించి సమస్యలు తెలుసుకున్నారు. ఆమె పెద్దకుమారుడు వేణుగోపాల్‌కు చెందిన చేనేత మగ్గాన్ని సీఎం పరిశీలించారు. 1వ తరగతి చదవుతున్న తన ఆరేళ్ల కుమారుడు హర్షవర్ధన్‌కు తల్లికి వందనం కింద లబ్ధి చేకూరిందని వేణుగోపాల్ సీఎంకు తెలిపారు. అనంతరం అలివేలమ్మ చిన్నకుమారుడు, ఆటోడ్రైవర్ జగదీష్‌తో మాట్లాడారు. అదే ఆటోలో సీఎం చంద్రబాబు వేదిక వరకు ప్రయాణించిన ముఖ్యమంత్రి వారి కుటుంబ ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

# విద్యుత్ స్మార్ట్ బాదుడు?

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రెటరీ వడ్డేపల్లి హనుమంతు**

**అమరావతి, ఉదయం న్యూస్**

కరెంటు చార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చి టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది బిల్లులు పెరిగి జనం గగ్గోలు పెడుతున్నారు. చార్జీలు పెంచలేదని, ఆ పాపం మాది కాదని కూటమి నేతలు నమ్మబలుకుతున్నారు. రాబోయే కాలంలో పెంచేది లేదని, ప్రస్తుతం ట్రూ డౌన్ ద్వారా రూ.450 కోట్ల తగ్గిస్తున్నట్లు ప్రచార ఆర్భాటం చేస్తున్నారు. నిజాలు ఏమిటో తెలుసుకుందాం:

మరింత పెరిగిన బాదుడు,

సాంకేతికంగా వచ్చిన మార్పులతో కరెంటు చార్జీలు తగ్గించవచ్చు. ఒకనాడు రూ.12 ఉన్న సోలార్ విద్యుత్ నేడు 2 రూపాయలకే లభిస్తోంది. అయినా బిల్లులు పెంచుతూనే పోతున్నారు. కరెంటు బిల్లు చూస్తే వాస్తవాలు పూర్తిగా అర్థం కావు. ప్రతి నెలా వాడిన కరెంటుపై యూనిట్‌కు రూ.1.90 పైసల నుండి రూ.10 వరకు వసూలు చేస్తున్నారు. ఇది అసలు చార్జి. ఇక కొసరు చార్జీలు ఎన్నో. ఫిక్సడ్ చార్జి, కస్టమర్ చార్జి వసూళ్లు సాగుతున్నాయి. సర్ చార్జీలు, పెనాల్టీలు వేస్తున్నారు. ట్రూ అప్, ఇంధన సర్దుబాటు చార్జి ఎఫ్.పి.పి.సి.ఎ, లతో పెద్ద మోసం జరుగుతోంది. ఏ వస్తువుకైనా, ఏ సర్వీసుకైనా వాడుకున్న సంవత్సరం, ఐదేళ్ల తర్వాత మళ్లీ, మళ్లీ చార్జీలు వసూలు చేయటం సరికాదు



నాడు టిడిపి ప్రభుత్వం విద్యుత్‌పై సర్దుబాటు చార్జీల విధానాన్ని పెట్టింది. తరువాత వచ్చిన ప్రభుత్వాలు దాన్ని కొనసాగించాయి. 2014 నుండి 19 వరకు వాడుకున్న కరెంటుపై 36 నెలల నుండి రూ.3 వేల కోట్ల ట్రూఅప్ చార్జీలు వసూలు చేస్తూనే ఉన్నారు. 2022-23, 23-24 సంవత్సరంలో వాడుకున్న కరెంటుపై రూ.15,485 కోట్ల అదనంగా సర్దుబాటు చార్జీలను కూటమి ప్రభుత్వ హయాంలో మోపారు. ప్రతి నెల, గత నెలలో వాడుకున్న కరెంటుపై సర్దుబాటు చార్జీలు వసూలు చేసుకోవచ్చని మోడీ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీని అవకాశంగా తీసుకొని వైసిపి పాలనలో ప్రతి నెలా 40 పైసలు అదనంగా సర్దుబాటు చార్జీల బాదుడు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం వాటిని రద్దు చేయకపోగా కొనసాగిస్తున్నది. ఈ సంవత్సరం లోనే రూ. 2787 కోట్ల చేశారు. ఇలా 4 రకాల సర్దుబాటు చార్జీల బాదుడు సాగుతోంది. ఖర్చులు పెరిగి లోటు వస్తే ప్రభుత్వం భరించాలి తప్ప, బిల్లు కట్టిన దానిపై మళ్లీ, మళ్లీ సర్దుబాటు చార్జీలు వేయటం అక్రమం. ఈ అడ్డగోలు వసూళ్లు ఇంకానా.. ఇకపై సాగకూడదు. ఈ విధానమే రద్దు కావాలి?

కరెంటు బిల్లుపై కూడా విద్యుత్ సుంకం ఎలక్ట్రిసిటీ డ్యూటీ, వసూలు చేస్తూ ప్రభుత్వాలు ఖజానా నింపుకుంటున్నాయి. ప్రతి యూనిట్ వాడకంపైన 6 పైసలు సుంకం విధిస్తున్నారు. వైసిపి సర్కార్ వ్యాపారం, పరిశ్రమలపై దీనిని 6 పైసల నుండి 100 పైసల రూపాయి,కి పెంచింది. హైకోర్టు ఈ పెంపు చెల్లదని తీర్పు ఇచ్చింది. కూటమి దీనిని రద్దు చేయకపోగా, చట్టబద్ధత కల్పించి యథేచ్ఛగా రూపాయి వసూలు చేస్తోంది. అదనపు లోడ్ పేరుతో డెవలప్‌మెంట్ చార్జీలు, బిల్లుపై అదనపు డిపాజిట్లు, కొత్త కనెక్షన్లకు డిపాజిట్ల పెంపు..ఇలా పలు రూపాలలో ప్రజలను పీడించి వసూలు చేస్తున్నారు.

విద్యుత్ ప్రత్యక్ష భారాలే కాదు, పరోక్ష భారాలు ఎన్నో ఉన్నాయి. కూల్ డ్రింక్, వాటర్ బాటిల్, పాల ప్యాకెట్ ఏది కొన్నా, ఫ్రిజ్‌లో ఉంచినందుకు రూ.2 అదనపు భారం పడుతోంది. విద్యుత్ చార్జీలు పెంచగానే రైలు చార్జీలు పెంచుతున్నారు. పంచాయతీ, మున్సిపాలిటీల్లో కరెంటు ఖర్చు పెరిగి ఇంటి పన్నులు పెంచుతున్నారు. ఇలా ఎడా, పెడా. విద్యుత్ భారాలు సాగుతున్నాయి. కొన్ని పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఈ భారాలతో మూతపడుతున్నాయి. ఉపాధి దెబ్బ తింటున్నది. అభివృద్ధి కుంటుపడుతున్నది. కూటమి ప్రభుత్వంలోనూ ఊరట ఏమీ లేదు. మరింతగా భారాలు పెరిగాయి. 2019-24 సంవత్సరాల్లో ముందుగానే అధిక, అదనపు వసూళ్లు చేయటం వల్ల విద్యుత్ సంస్థల్లో మిగులు ఏర్పడింది. 2024-25 సంవత్సరంలో తూర్పు ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్, పంపిణీ సంస్థకు 1200 కోట్ల రూపాయలు మిగులు వచ్చింది. ఈ మిగులును దారి మళ్ళించి, సంవత్సర ఖర్చుల్లో కలిపేసి ప్రజల కళ్ళు గప్పుతున్నారు. దానిని వినియోగదారులకు బదలాయించి, చార్జీలు తగ్గించాలి. లెక్కలేవీ చూడకుండానే ముందుగానే సర్దుబాటు చార్జీలు

అధికంగా వసూలు చేయటం మరో దగా. అంకెల మాయాజాలం సాగిస్తున్నారు. ఆషాఢం రిబేట్ లాగా ముందుగా వేల కోట్ల రూపాయల సర్దుబాటు చార్జీలు వసూలు చేసి రూ.450 కోట్లు తగ్గిస్తున్నట్లు నాటకం ఆడుతున్నారు. ఇదంతా పచ్చి మోసం. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటి వరకు వసూలు చేసిన అదనపు చార్జీలు ప్రజలకు తిరిగిఇవ్వాలి. సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి. రాబోయే బిల్లులలోనైనా వీటిని తగ్గించాలి.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.




# లంచాలు ఆపేవారు లేరా..

**10000 కొట్టు సర్టిఫికెట్ పట్టు...**

**గీతాంజలి కాలేజీ యాజమాన్యం నిర్వాకం**

**కడప( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

కడప నగరం మరియపురం దగ్గర ఉన్న గీతాంజలి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంకా ఉన్నత చదువులు చదివేందుకు సర్టిఫికెట్స్ అడిగితే 10000 లంచం ఇస్తేనే మీ సర్టిఫికెట్స్ ఇస్తాను లేదంటే లేదు.. అంటున్న కాలేజ్ చైర్మన్ కే నవీన్ అంటున్నాడని పలువురు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. పేదవారు సార్ కనికరించండి అంత (లంచం) డబ్బు ఇవ్వలేము అంటున్న కూడా పేద విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను అవమానపరుస్తూ బయటకు వెళ్ళండి అంటూ దుర్భాషలాడుతున్నారు ఈ గీతాంజలి కాలేజీ చైర్మన్ కే.నబి రసూల్ పై బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చట్టాలు ఇంత పకడ్బందీగా ఉన్నా కూడా లంచాలు ఇంత బహిర్గతంగా అడుగుతున్నారంటే చట్టాలంటే అంత చులకనగా చూస్తున్నారు అర్థం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కాలేజీ ముందు పేద విద్యార్థులు ఉదయం నుంచి అన్నం నీళ్లు లేక నిరసన చేస్తున్నారు.వెంటనే ఉన్నత అధికారులు స్పందించి ఎలాంటి లంచం లేకుండా విద్యార్థులకు ఇవ్వవలసిన సర్టిఫికెట్లు ఇచ్చి న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాలపై ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారుల దృష్టికి ఈ సర్టిఫికెట్ సమస్య తీసుకెళ్లిన వారు పట్టించుకున్న పాపాన పోలేదని విద్యాశాఖ ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సోషల్ మీడియాలో గీతాంజలి గీతాంజలి నర్సింగ్ కాలేజ్ అయినా హల్చల్ చేస్తోంది ఈ విషయం సంబంధిత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని నర్సింగ్ కాలేజీలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా సర్వోన్నతాధికారి అయిన డాక్టర్ చెరుకూరి శ్రీధర్ గారు స్పందించి మా పిల్లలకు చెందిన సర్టిఫికెట్లను మాకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేస్తున్నారు. కాలేజీకి సంబంధించిన ఫీజులు మొత్తం ముందే చెల్లించామని కోర్సు పూర్తయిన తర్వాత మా సర్టిఫికెట్లు మాకు ఇవ్వడానికి మీకెందుకు మేము పదివేల రూపాయలు కట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ల

# ఘోరంగా విఫలమైన చంద్రబాబు పాలన బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు,బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ గారు ఘాటు విమర్శలు

**ఎమ్మిగనూరు, ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యతను తీసుకున్న టీడీపీ నేత చంద్రబాబు నాయుడు, ఒక్క ఏడాది వ్యవధిలోనే తన అసమర్థతను, అసంకల్పాన్ని, అసాధికారతను నిరూపించుకున్నారని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. ఎమ్మిగనూరు పట్టణంలోని 19వ, 20వ వార్డులలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన "బాబు ష్యూరిటీ %-% మోసం గ్యారెంటీ" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నేతలు ప్రజలకు కూటమి మోసాలను విప్పిచెప్పారు.



ఈ కార్యక్రమం ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారి మార్గనిర్దేశనలో,ముఖ్య అతిథిగా పార్టీ సీనియర్ నాయకులు,బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పట్టణ పార్టీ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప గారి అధ్యక్షతన,19వ వార్డు కౌన్సిలర్ పూజేశ్వరి, 20వ వార్డు కౌన్సిలర్ బంగి ప్రమీల, వార్డు ఇంచార్జ్ బంగి శ్రీరాములు గారు ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు మాట్లాడుతూ ప్రచార హడావిడిలో ప్రజలను మోసించిన చంద్రబాబు కార్యాచరణలో శూన్యం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లడించిన వివరాల ప్రకారం, 2024 సాధారణ ఎన్నికల సమయంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మేనిఫెస్టోలో దాదాపు 100కి పైగా హామీలను ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఒక సంవత్సరం గడిచినా ఈ హామీలలో ఒక్కదాన్ని కూడా కార్యరూపంలోకి తేవడం జరగలేదని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు కూటమిలోని ఇతర నేతలు ఈ హామీలను మరిచి, మౌనవ్రతం పాటిస్తూ అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకుంటున్నారని ధ్వజమెత్తారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ పెన్షన్ల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. గత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్క అర్హుడికి పింఛన్ మంజూరు చేయడం, ఇంటి వద్దకే పెన్షన్లు అందించడాన్ని ప్రజలు చూడగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పెన్షన్లు "వెరిఫికేషన్" పేరుతో వితతు పెన్షన్లు,మానసిక,అంగ వైకల్యం వంటి వాటిని చాలా పెన్షన్లు నిలిపివేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. నెలల తరబడి పింఛన్ కోసం ప్రజలు తిరగాల్సిన పరిస్థితిని సృష్టించిందని మండిపడ్డారు. కొత్తగా పింఛన్లు మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం, ప్రస్తుతం కొన్ని కేసుల్లో మాత్రం పింఛన్లు మంజూరు చేస్తున్నప్పటికీ అవి కూడా మృతుల భార్యలకు మాత్రమే వస్తున్నాయంటే "కొత్త పింఛన్ రావాలంటే భర్త చావాలి" అన్నట్టుగా తీరు కనిపిస్తోందని, ఇది ప్రభుత్వ అనాగరిక ధోరణికి నిదర్శనమని అన్నారు.ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలపై ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించడం, అరెస్టులు చేయడం, బలప్రయోగంతో అణచివేయడం వంటి చర్యలు చేపడుతోందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అభిప్రాయ స్వేచ్ఛను అణచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం త్వరలో ప్రజల చేతుల్లోనే తగిన బుద్ధి పొందుతుందన్నారు. సామాన్య ప్రజల చైతన్యం చంద్రబాబు ప్రభుత్వం పెనుపాయలదేనని వ్యాఖ్యానించారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రానికి వచ్చిన పురోగతి, సామాజిక న్యాయం, ఆర్థిక సమతుల్యత ప్రజల మదిలో నిలిచిపోయిందని నేతలు గుర్తు చేశారు. అర్హత ఆధారితంగా ప్రతిఒక్కరికి ప్రయోజనం చేకూర్చిన జగనన్న పాలనతో పోల్చితే, చంద్రబాబు పాలన ఆశాభంగాన్ని మిగిల్చిందన్నారు. గ్రామ, వార్డు వలంటీర్ వ్యవస్థ, నవరత్నాల అమలు, నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు డబ్బులు జమ చేసే విధానం ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని చెప్పారు.రైతులు, మహిళలు, యువత, వృద్ధుల ఆశలు గాలిలో కలిసిపోయిన చంద్రబాబు హామీలు ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో ప్రజలకు వివరించి, అవి అమలు కాలేదని ఇంటింటికీ చెబుతూ "బాబు ష్యూరిటీ %-% మోసం గ్యారెంటీ" అనే నినాదాన్ని ప్రజల్లో నాటుతున్నామని నాయకులు స్పష్టంచేశారు. ఈ ఉద్యమం కేవలం విమర్శకంగా కాకుండా ప్రజల్లో చైతన్యాన్ని కలిగించే ఉద్యమంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల తీర్పు స్పష్టంగా ఉంటుంది ప్రస్తుత పాలనపై విసిగిపోయిన ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్ర అభివృద్ధికి, పేదల సంక్షేమానికి జగనన్నే మార్గం అని ప్రజలు గుర్తించారని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. పచ్చ పార్టీ నేతల మోసాలను ప్రజలకు తెలియజేయడం వైసీపీ కార్యకర్తల ధ్యేయంగా మారిందని, ఈ ఉద్యమాన్ని ప్రతి వార్డు, ప్రతి గడప దాకా విస్తరించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహమ్మద్,రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి పి రాజారత్నం,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ,జిల్లా అక్టివిటి కార్యదర్శి యు.కె. రాజశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్,జిల్లా సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి రుద్రాక్షల బజారి,మేధావుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బాబాఖన్,జిల్లా అంగన్వాడి విభాగ కార్యదర్శి సావిత్రమ్మ,పట్టణ రైతు విభాగ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,పట్టణ బిసి సెల్ అధ్యక్షులు బోయ బజారి,పట్టణ మహిళ అధ్యక్షురాలు లతారెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు,బి బజారి రెడ్డి,కోటకొండ నరసింహులు,పట్టణ ప్రధాన కార్యదర్శులు యు.యు నాగేష్,గడ్డం అంజి,పట్టణ కార్యదర్శులు గుర్వ మాభాష,.జెరుబండి రఘువీర,చాకలి నరేష్,మద్ది లేటి, పట్టణ కార్యవర్గ సభ్యులు దొరబాబు,2వ వార్డు ఇంచార్జ్ చంద్ర,15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్, 18వ వార్డు ఇంచార్జ్ బోయ సోమేశ్,ల

29వ వార్డు ఇంచార్జ్ బోయ పామయ్య, 31వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు జి. వీరా రెడ్డి, సోసియల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్,సోసియల్ మీడియా జిల్లా కార్యదర్శి కాదిరికోట రాజ్ కుమార్,సోసియల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు ఎన్.యండి.షరీఫ్,సోసియల్ మీడియా సబ్యులు కె.రవి కుమార్ ,19వ,20వ వార్డుల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అన్న థాత సుఖీభవ పి.ఎం. కిసాన్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం



**పత్తికొండ /తుగ్గలి నూర్ :(ఉదయం న్యూస్)**

అన్న థాత సుఖీభవ పి.ఎం. కిసాన్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం తుగ్గలి మండలం రాతన గ్రామం లో రైతు సేవా కేంద్రం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక సూపర్ సిక్స్ లో భాగంగా రైతులకు అందజేయు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ ప్రారంభ కార్యక్రమం టిడిపి సీనియర్ నాయకులు మనోహర్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంత టిడిపి సీనియర్ నాయకులు మనోహర్ చౌదరి మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి 3 విడతలుగా 20 వేల రూపాయలు అందించడం జరుగుతోందన్నారు.. అందులో భాగంగా ఈరోజు మొదటి విడత కింద రైతుల ఖాతాల్లో 7 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2 లక్షల 70 వేల ఎకరాల్లో పంటలు సాగవుతోందని, 9 వేల 264 క్వింటాళ్ళ విత్తనాలను, ఎరువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.. యూరియాకు ఇంకా డిమాండ్ ఉందని, ప్రస్తుతం అన్ని రైతు సేవా కేంద్రాల్లో, పాక్స్ లో యూరియాను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు..వ్యవసాయంలో రైతులు నూతన టెక్నాలజీని వినియోగించుకొని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు వెళ్ళాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ సునయన, పంచాయతీ కార్యదర్శి శివ, విఆర్ఓ నాగేంద్ర, డిజిటల్ అసిస్టెంట్, వెరిఫై అసిస్టెంట్, టిడిపి నాయకులు, కృష్ణమూర్తి ,ఈరన్న స్వామి, సంజీవ, మైరాముడు, లక్ష్మన్న, రాతన కొత్తూరు టిడిపి నాయకులు గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర రోడ్లు మరియు భవనాల శాఖ నితిన్ గట్కరి కి ఘనంగా వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి ఆగస్టు 2**

తిరుపతి పర్యటన నిమిత్తం విచ్చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని తిరిగి వెళ్లుతున్న సందర్భంగా కేంద్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి నితిన్ గట్కరి ని రేణిగుంట విమానాశ్రయం నందు వీడ్కోలు పలికిన జిల్లా కలెక్టర్, శ్రీకాళహస్తి ఆర్డీఓ తో కలిసి శ్రీకాళహస్తి కే ప్రసిద్ధి చెందిన కలంకారి శాలు వా తో సన్మానించి,శ్రీ కాళహ స్తీశ్వర స్వామి అమ్మవారి చిత్రప టం అందించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. అలాగే నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి కేంద్రమంత్రికి గడ్కరీకి వినతి పత్రం అందించారు.



# పెద్ద తురకపాలెంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఆగస్టు 02 :**

నరసరావుపేట శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు శనివారం నరసరావుపేట మండలంలోని పెద్ద తురక పాలెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ (జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి కోసం ఎన్ఆర్ఈజీఎస్ నిధులను సద్వినియోగం చేస్తున్నామని, ఈ సీసీ రోడ్డు నిర్మాణంతో పెద్ద తురక పాలెం గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుందని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా స్థానికుల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని, గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు రవాణా సౌలభ్యంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందని వారు అభిప్రాయపడ్డారు.







# 'కూలీ' ప్రమోషన్లకు ఫిదా...

సాధారణ ప్రమోషన్లకు భిన్నంగా 'కూలీ' సినిమా టీం తీసుకున్న వినూత్న వ్యూహం ఇప్పుడు సంచలనంగా మారింది. అమెజాన్ డెలివరీ బాక్స్‌లపై రజనీకాంత్ లుక్‌తో కూడిన పోస్టర్లను ముద్రించడం ద్వారా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ క్రియేటివ్ ఐడియాపై నెటిజన్ల ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఐడియాతో సినిమాపై క్రేజ్ రెట్టింపు అయింది. 'కూలీ' ఆగస్టు 14న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ యూనిక్ ప్రమోషన్ మూవీ హైప్‌ను మరింత పెంచింది.సూపర్‌స్టార్ రజినీకాంత్ , లోకేష్ కనగరాజ్ కాంబినేషన్లో తెరకెక్కిన ' కూలీ ' చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. సన్ పిక్చర్స్ సంస్థ సుమారు రూ.350 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తోన్న ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున, శ్రుతిహాసన్, సత్యరాజ్, అమీర్‌ఖాన్, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్ వంటి స్టార్లు నటిస్తున్నారు. లోకేష్ కనగరాజ్ సినిమాలంటే హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌కి ప్రసిద్ధి. 'కూలీ'లో అంతకుమించి ఉంటాయని యూనిట్ చెబుతోంది. ఆగస్టు 14న ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్స్, గ్లింప్స్, టీజర్ అంచనాలను మరింత పెంచేశాయి. ఇటీవల వదిలిన 'మోనికా' సాంగ్ ఇంటర్నెట్‌ని ఊపేస్తోంది. ఇక శనివారం (ఆగస్టు 2) నాడు ట్రైలర్ రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించడంతో సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఆగస్టు 14న 'కూలీ' చిత్రానికి పోటీగా 'వార్ 2' కూడా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలోనే రెండు పెద్ద చిత్రాలు ప్రమోషన్లలో పోటీపడుతున్నాయి. అయితే 'కూలీ' టీమ్ చేసిన ఓ ప్రయోగం ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. సరికొత్త వ్యూహంతో బరిలోకి దిగిన 'కూలీ' టీమ్ అమెజాన్ డెలివరీ బాక్సులపై మూవీ పోస్టర్లను ముద్రించి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆమెజాన్ డెలివరీ బాక్సులపై 'కూలీ' పోస్టర్లను చూసిన నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. ఇలాంటి యూనిక్ ఐడియా అసలు మీకు ఎలా వచ్చింది, వాట్ యాన్ ఐడియా సర్‌జీ.. అంటూ పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. అమెజాన్ బాక్సులను వీడియోలు తీసి వాటిని సోషల్‌మీడియాలో పోస్టు చేస్తున్నారు. అసలు ఇలాంటి ఐడియా వచ్చినందుకు మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నామంటున్నారు.



# లక్కీఛాన్స్ కొట్టేసిన బ్యూటీ


డైరెక్టర్ బాబీకి మెగాస్టార్ చిరంజీవి ఛాన్స్ ఇవ్వబోతున్నారన్న వార్తలు ఇప్పుడు నిజమవుతున్నాయి. చిరంజీవి 158వ చిత్రానికి బాబీ దర్శకత్వం వహించనున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తారని అనుకున్నప్పటికీ, తాజాగా వచ్చిన సమాచారం ప్రకారం కేవీఎన్ ప్రొడక్షన్స్ వారు నిర్మించనున్నట్లు తెలుస్తోంది. హీరోయిన్‌గా సంయుక్త మీనన్ ఎంపికైందని వార్తలు వస్తున్నాయి. త్వరలో చిత్ర బృందం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనుంది. చిరంజీవి స్పీడ్ చూసి ఆయన అభిమానులు అవాక్కవుతున్నారు. మెగాస్టార్ చిరంజీవి వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం వశిష్ట డైరెక్షన్లో 'విశ్వంభర', అనిల్ రావిపూడి డైరెక్షన్లో ఆయన నటిస్తున్నారు. 'విశ్వంభర' షూటింగ్ పూర్తికాగా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఇటీవలే డైరెక్టర్ ఈ కథని రివీల్ చేయడంతో ప్రేక్షకుల్లో అంచనాలు పెరిగాయి. సోషియో ఫాంటసీ మూవీ కావడంతో గ్రాఫిక్స్‌కి ప్రాధాన్యత ఉంది. అందుకే వీఎఫ్ఎక్స్ పనుల కోసమే ఏకంగా రూ.75 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వార్తలొచ్చాయి. ఈ మూవీ సెప్టెంబర్‌లో గానీ, డిసెంబర్‌లో గానీ రిలీజయ్యే అవకాశాలున్నాయి. ఇక అనిల్ రావిపూడి డైరెక్షన్లో మరో మూవీ చేస్తున్నారు చిరంజీవి. ఇందులో నయనతార హీరోయిన్. శరవేశంగా షూటింగ్ జరుపుకుంటోన్న ఈ చిత్రం ఇటీవలే కేరళలో ఓ షెడ్యూల్ పూర్తిచేసుకుంది. చిరంజీవి 157వ చిత్రంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ పరిశీలిస్తున్నట్లు టాక్. ఈ రెండు సినిమాల తర్వాత బాబీతో చిరంజీవి సినిమా చేయనున్నట్లు కొద్దిరోజులుగా వార్తలొస్తున్నాయి. తాజాగా ఈ ప్రాజెక్ట్ ఓకే అయినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై వై.రవిశంకర్, నవీన్ ఎర్నేని నిర్మించనున్నట్లు వార్తలు రాగా.. తాజాగా ప్రాజెక్టు చేతులు మారినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మించనున్నారట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుంది. ఈ మూవీలో మలయాళ బ్యూటీ సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సంయుక్త...ఆ తర్వాత డెవిల్, విరూపాక్ష, బింబిసార, సార్ వంటి చిత్రాలతో హిట్లు అందుకుంది. ప్రస్తుతం బాలకృష్ణ సరసన 'అఖండ 2'లో నటిస్తోంది. ఈ మధ్యకాలంలో బాలయ్యతో కలిసి ఓ జ్యుయెల్లరీ ప్రకటనలోనూ కనిపించింది. చిరంజీవి సినిమాలో ఛాన్స్ వచ్చిందంటే సంయుక్త మీనన్ పంట పడినట్లే.

# ఆసుపత్రిలో చేరిన సీనియర్ నటి..



ప్రముఖ నటి రాధికా శరత్‌కుమార్ ఆస్పత్రిలో చేరారన్న వార్త సినీ ప్రియులను కలవరానికి గురిచేస్తోంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోన్న ఆమె రెండు రోజుల క్రితం చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చేరినట్లు వార్తలొస్తున్నాయి. దీంతో రాధికకు ఏమయ్యిందా అని ఆమె అభిమానులు ఆరా తీస్తున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. తీవ్ర జ్వరంతో బాధపడుతోన్న రాధిక ఆస్పత్రికి వెళ్లి పరీక్ష చేయించుకోగా డెంగ్యూ అని తేలింది. దీంతో వెంటనే ఆస్పత్రిలో చేరాలన్న డాక్టర్ల సలహా మేరకు ఆమె అడ్మిట్ అయ్యారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నా.. పూర్తిగా నయం అయ్యేవరకు ఆస్పత్రిలోనే ఉండాలని డాక్టర్లు సూచించారు. ఆమె పూర్తిగా కోలుకున్న తర్వాతే డిశ్చార్జ్ చేస్తామని ఆస్పత్రి వర్గాలు వెల్లడించినట్లు తెలుస్తోంది. రాధిక ఆస్పత్రిలో చేరారన్న వార్త బయటకు రావడంతో ఆమె అభిమానులు ఆందోళనకు గురయ్యారు. ఆమె త్వరగా కోలుకోవాలంటూ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అయితే రాధిక అనారోగ్యం గురించి, ఆస్పత్రిలో చేరడం గురించి ఆమె కుటుంబసభ్యులు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ విషయం తెలియగానే కొందరు సెలబ్రెటీలు ఫోన్ చేసి కుటుంబసభ్యులను పరామర్శిం చారట. అలనాటి ప్రముఖ తమిళ నటుడు ఎంఆర్ రాధా కుమార్తెనే రాధిక. 1963 ఆగష్టు 21న చెన్నైలో ఆమె జన్మించారు. తమిళంతో పాటు తెలుగు లోనూ అనేక చిత్రాల్లో నటించి అగ్ర హీరోయిన్‌గా ఎదిగారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్‌బాబు, కృష్ణ, చిరంజీవి వంటి అగ్రహీరోల చిత్రాల్లో నటించి మెప్పించారు.

# దుమ్మురేపిన కలెక్షన్స్..



విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్డమ్' సినిమా జూలై 31న గ్రాండ్‌గా విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. భారీ హైప్‌తో విడుదలైన ఈ చిత్రం తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 కోట్లు గ్రాస్ కలెక్షన్స్ రాబట్టింది. ఇందులో తెలుగు రాష్ట్రాల్లో ?18 కోట్ల గ్రాస్, అమెరికాలో 1.1 మిలియన్ (అంటే సుమారుగా ?8 కోట్లు) వసూలయ్యాయి. దీంతో కలెక్షన్ల పరంగా విజయవంతంగా దూసుకెళ్తున్న కింగ్‌డమ్ సినిమా ?110 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్‌ను అందుకునే దిశగా భారీ ఓపెనింగ్స్‌తో సాగుతోంది.

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్లో తెరకెక్కిన మూవీ 'కింగ్‌డమ్' జులై 31 ప్రపంచవ్యాప్తంగా విడుదలైన సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్నిసితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుథ్ సంగీతం అందించాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. చాన్నాళ్ల తర్వాత విజయ్ దేవరకొండకి హిట్ వచ్చిందంటూ ఆయన ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ ప్రేయసి రష్మిక మందానా కూడా 'మనం కొట్టినం' అంటూ పోస్ట్ చేయడం.. దానికి విజయ్ రిప్లయ్ ఇవ్వడం వైరల్ అయింది. విజయ్ దేవరకొండ ఇటీవల కాలంలో వరుస పరాజయాలతో ఢీలా పడినా 'కింగ్‌డమ్'పై మంచి బజ్ క్రియేట్ అయింది. దానికి తగినట్లు గానే అడ్వాన్స్ బుకింగ్స్‌కూడా గట్టిగానే జరిగాయి. ఇక యూఎస్‌లో ప్రీమియర్ షోలు వేయగా అక్కడా భారీగా టిక్కెట్లు తెగాయి. దీంతో 'కింగ్‌డమ్' మూవీ తొలిరోజు ఎంత కలెక్ట్ చేస్తుంది అన్నది ఆసక్తికరంగా మారింది. సాక్నిల్క్ వెబ్‌సైట్ అంచనాల ప్రకారం... 'కింగ్‌డమ్' మూవీ తొలిరోజు రూ.15.5 కోట్ల నెట్ కలెక్షన్లు రాబట్టింది. సుమారు రూ.30 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. తెలుగు రాష్ట్రాల్లోనే మొదటిరోజు రూ.18 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు టాక్. ఇక యూఎస్‌లో మొదటి రోజు మిలియన్ మార్క్ దాటేసి 1.1 మిలియన్ డాలర్స్ గ్రాస్ సాధించినట్లు తెలుస్తోంది.

# ఆమె వల్ల ప్రమాదమే

జులాయి, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, యశోద, హిట్.. చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి కల్పిక గణేష్ ఇటీవల తరచూ వార్తల్లోకి ఎక్కుతున్న సంగతి తెలిసిందే. గతంలో ప్రిజమ్ పబ్‌లో ఆమె ప్రవర్తించిన తీరు కేసుల వరకు వెళ్లింది. పబ్ సిబ్బందిపై దుర్భాషలు ఆడుతూ ఆమె చేసిన రాద్ధాంతం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. పోలీసులు ఎదుటే ఆమె రెచ్చిపోతూ నానా హంగామా చేసింది. ఆ వ్యవహారంలో పబ్ సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు కల్పికపై కేసు నమోదు చేశారు. అయితే తాజాగా హైదరాబాద్ నగర శివారులోని ఓ రిసార్ట్‌లోనూ ఆమె అలాగే ప్రవర్తించింది. రిసార్ట్ మేనేజర్‌తో పాటు సిబ్బందిపైనా బూతులు తిడుతూ రచ్చ రచ్చ చేసింది. అసలు ఆమె ఎందుకు అలా ప్రవర్తిస్తుందో తెలియక అక్కడున్న వారంతా నోరెళ్లబెడుతూ చూస్తూ ఉండిపోయారు. అయితే రిసార్ట్ సిబ్బంది తనను డ్రగ్ అడిక్ట్ అంటూ తిట్టారని, సిగరెట్ కావాలని అడిగితే పట్టించుకోలేదని ఆమె చెప్పుకొచ్చింది. తాను ప్రశాంతత కోసం అక్కడికి వెళ్తే మనశ్శాంతి లేకుండా చేరారని మండిపడుతూ అక్కడి వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. అయితే ఆమె ప్రవర్తన చూసిన నెటిజన్లు.. నీకు పిచ్చి పట్టినట్లు ఉంది మంచి డాక్టర్‌కి చూపించుకో అంటూ కామెంట్ల వర్షం కురిపించారు. ఇటీవల కల్పిక గణేష్ ప్రవర్తన చూసినవారంతా ఆమె మానసిక ఆరోగ్యంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా దానికి ఊతమిస్తూ ఆమె తండ్రి సంఘవార్ గణేష్ తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేయడం కలకలం రేపుతోంది. తన కుమార్తెకి మెంటల్ డిజార్డర్ ఉందని, ఆమె వల్ల కుటుంబసభ్యులకు, ప్రజలకు ప్రమాదముందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికే ఆమె రెండు సార్లు ఆత్మహత్యకు యత్నించిందని, రిహాబిలిటేషన్ సెంటర్‌లో చేర్పిస్తే అక్కడ ఉండకుండా తిరిగొచ్చేసిందని తెలిపారు.

# వణికిపోయా



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ ఇటీవలే 'హరిహర వీరమల్లు' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. తొలిరోజే రూ.70 కోట్ల కలెక్షన్లు సాధించి పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం వీకెండ్ ముగిసేసరికి చతికిలపడింది. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఈ చిత్రం అద్భుతంగా ఉందని అంటే.. యాంటీ ఫ్యాన్స్ మాత్రం డిజాస్టర్ అంటూ తెగ ప్రచారం చేశారు. ఈ చిత్రంలో కీలక పాత్రలో నటించిన నటించిన వెంకట్ తన రోల్ గురించి తాజాగా చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. 'సీతారామ కళ్యాణం చూద్దాం రండి' చిత్రంతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఆయన.. అన్నయ్య, ఆనందం, శివరామరాజు చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తర్వాత సరైన కథలు ఎంపిక చేసుకోలేకపోవడంతో ఫ్లాపులు ఎదుర్కొని ఇండస్ట్రీకి దూరమయ్యారు. చాలాకాలం తర్వాత ఇటీవల వచ్చిన 'ఇచ్చట వాహనములు నడుపరాదు' చిత్రంలో కీలక పాత్ర ద్వారా రీఎంట్రీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ 'ఓజీ'లో కీలక పాత్రలో నటిస్తున్న వెంకట్.. అందులో ఓ సన్నివేశంలో నటించడానికి ఎంతో భయపడ్డారట. "ఓజీ' మూవీలో ఓ సీన్‌లో నేను పవన్ కళ్యాణ్ కాలర్ పట్టుకోవాలి. డైరెక్టర్ సుజీత్ ఈ విషయం చెప్పగానే నేను షాకయ్యా. ఆయన్ని తాకడమే పెద్ద విషయం అలాంటిది మీరు ఏకంగా కాలర్ పట్టుకోమంటున్నారు. ఆయన ఫ్యాన్స్ ఊరుకుంటారా అని డైరెక్టర్‌తో అన్నాను. అందుకు సుజీత్ స్పందిస్తూ.. ఏం చేస్తారో నాకు తెలీదు మీరే ఆయన్ని ఒప్పించి కాలర్ పట్టుకోవాలన్నారు. నేను భయం భయంగా పవన్ కళ్యాణ్ దగ్గరికి వెళ్లి ఓ సీన్‌లో మీ కాలర్ పట్టుకోవాలి. మీకు ఓకేనా అని అడిగారు. దాంట్లో ఏముంది డైరెక్టర్ ఎలా చెబితే అలా చెయ్ అని నన్ను ప్రోత్సహించారు' అని చెప్పుకొచ్చారు వెంకట్.

పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రంపై భారీ అంచనాలున్నాయి. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా వస్తోన్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న విడుదల కాబోతుంది. ఇందులో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. ఈ మూవీకి సంబంధించి ఆగస్టు 2న ఫస్ట్ సాంగ్‌ను రిలీజ్ చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. 'కోపంలో పుట్టి, పోరాటానికే సిద్ధమయ్యాడు. అతను చివరి పేజీ రాయడానికి తిరిగి వచ్చాడు. ఫైరింగ్ మూమెంట్' అంటూ మొదటి పాట అప్‌డేట్ రావడంతో పవన్ ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.

# దక్కిన భాగ్యం..



సినీ ఇండస్ట్రీలో సక్సెస్ ఒక్కటే మాట్లాడుతుంది. అందుకే ఏ హీరో హీరోయిన్ అయినా సక్సెస్ ఫుల్ గా లాంచ్ అవ్వాలనే కోరుకుంటారు. హీరోలకు డెబ్యూ మూవీ ఫ్లాప్ అయినా పర్వాలేదు కానీ, హీరోయిన్లకు మొదటి సినిమా పరాజయం పాలైందంటే కెరీర్ ముందుకు సాగడం కష్టం అవుతుంది. ఒక్క సినిమాకే ఐరన్ లెగ్ అనే ముద్ర వేసి, అవకాశాలకు దూరం చేస్తుంటారు. అయితే అందాల భామ భాగ్యశ్రీ బోర్సే విషయంలో మాత్రం పూర్తి విరుద్ధంగా జరిగింది. ఫస్ట్ మూవీ డిజాస్టర్ గా మారినప్పటికీ అమ్మడు వరుస ఆఫర్స్ అందుకుంది.'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్ లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది భాగ్యశ్రీ బోర్సే. అయితే ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర దారుణంగా ఫెయిల్ అయింది. అయినప్పటికీ ఆమె అందానికి, హావభావాలకి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. గ్లామర్ కు లక్ కూడా తోడవ్వడంతో వెంటనే మరికొన్ని సినిమాలు చేసే అవకాశాలు దక్కించుకుంది. ప్రతిసారి అదృష్టం కలిసిరాదు కాబట్టి, రెండో చిత్రంతో కచ్చితంగా సక్సెస్ అందుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాంటి టైంలో కింగ్డమ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది భాగ్యశ్రీ.

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా కింగ్డమ్. సూర్యదేవర నాగవంశీ నిర్మించిన ఈ పాన్ ఇండియా చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటించింది. గురువారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామాకి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. తొలి రోజు మంచి వసూళ్లను రాబట్టినట్లుగా ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. శుక్రవారం కూడా ఆక్యుపెన్సీ బాగుంది. ట్రెండ్ చూస్తుంటే బాక్సాఫీస్ దగ్గర వీకెండ్ లో మంచి నంబర్స్ నమోదవుతాయని అంచనాలు వేస్తున్నారు. దీంతో విజయ్‌తో పాటుగా భాగ్యశ్రీ ఖాతాలో హిట్టు పడినట్లయింది. కాకపోతే కింగ్డమ్ సినిమాలో భాగ్యశ్రీ పాత్రకు పెద్దగా స్క్రీన్ స్పేస్ లభించలేదు. హీరోయిన్ కు తక్కువ క్యారెక్టర్ ఆర్టిస్టు ఎక్కువ అనే విధంగా ఆమె రోల్ ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని నిర్మాత నాగవంశీ దగ్గర ప్రస్తావిస్తే, 'కింగ్డమ్' పార్ట్-2లో ఆమెకు ఎక్కువ స్క్రీన్ స్పేస్ ఉంటుందని తెలిపారు. ఎలా అయితేనేం మిస్టర్ బచ్చన్ గాయాలను మరిచిపోడానికి, తనపై నెగెటివ్ సెంటిమెంట్ రాకుండా ఉండటానికి భాగ్యశ్రీకి విజయ్ దేవరకొండ సినిమా హెల్ప్ చేసిందనే అనుకోవాలి. భాగ్యశ్రీ బోర్సే ప్రస్తుతం రామ్ పోతినేని సరసన 'ఆంధ్ర కింగ్ తాలూకా'.. దుల్కర్ సల్మాన్‌తో 'కాంత' సినిమాలలో హీరోయిన్‌గా నటిస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,